జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాపాలన
NEWS IS RIGHT
Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*
https://prajapalana.com/epaper.php




సంపుటి 16 సంచిక 97 విశాఖపట్నం గురువారం 30 నవంబరు 2023 8 పేజీలు వెల : 5.00

## ఏపీలో పెట్టుబడులు పెట్టాలనుకుంటే ..
# ఒకే ఒక్క ఫోన్ కాల్ చాలు: జగన్

అమరావతి: ఏపీలో పెట్టుబడులు పెట్టాలనుకుంటున్నారా? అయితే ఒకే ఒక్క ఫోన్ కాల్ చాలంటున్నారు సీఎం జగన్. పరిశ్రమల ఏర్పాటుకు అవసరమైన సహాయ సహకారాలు అందించడానికి తమ ప్రభుత్వం ఎప్పుడూ సిద్ధమే అన్నారు. ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లను వర్చువల్‌గా ప్రారంభించిన సీఎం జగన్... ప్రైవేట్ సెక్టార్‌పై కీలక వ్యాఖ్యలు చేశారు. %ప్రైవేట్ సెక్టార్‌లో 6లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా అడుగులు వేస్తున్నట్టు ప్రకటించారు సీఎం జగన్. ఇటీవల జరిగిన గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్‌లో 386 ఎంవోయూలు చేసుకున్నామని, వాటి ద్వారా 13లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చేలా ప్రణాళికలు వేసుకున్నట్టు చెప్పారు. ఈ



నాలుగున్నరేళ్లలో 130 భారీ, అతి భారీ ప్రాజెక్టుల ద్వారా 69వేల కోట్ల పెట్టుబడులను తీసుకొచ్చి, 86వేల ఉద్యోగాలు కల్పించినట్టు వెల్లడించారు. పారిశ్రామిక రంగంపై తమ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందన్నారు జగన్. పరిశ్రమలకు అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామన్నారు. ఏపీలో పెట్టుబడులు పెట్టాలనుకునే పారిశ్రామికవేత్తలకు కేవలం ఒక్క ఫోన్‌కాల్ దూరంలో మాత్రమే ఉన్నట్టు చెప్పారు. రాష్ట్రంలో ఏర్పాటైన ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లను క్యాంప్ కార్యాలయం నుంచి వర్చువల్‌గా ప్రారంభించారు సీఎం జగన్. మరో 6 పరిశ్రమలకు శంకుస్థాపన చేశారు. నెల్లూరు జిల్లాలో ఎడిబుల్ ఆయిల్ రిఫైనరీ ప్లాంట్, విజయనగరంలో నువ్వుల ప్రాసెసింగ్ యూనిట్, కాకినాడలో ప్రింటింగ్ క్లస్టర్, కర్నూలులో సిగాచి ఫార్మాస్యూటికల్స్, ధాన్యం ఆధారిత బయోఇథనాల్ యూనిట్లను ప్రారంభించారు. 1072కోట్ల పెట్టుబడితో ఏర్పాటైన ఈ పరిశ్రమలతో 21వేల 79మందికి ఉపాధి లభించబోతోందని చెప్పారు. పారిశుద్ధ్య కార్మికుల కోసం కొత్తగా వంద క్లీనింగ్ యంత్రాలను అందుబాటులోకి తీసుకొచ్చింది ప్రభుత్వం. ఈ వాక్యూమ్ సక్షన్ మెషినరీని తాడేపల్లి క్యాంప్ ఆఫీస్ దగ్గర జెండా ఊపి ప్రారంభించారు సీఎం జగన్. ఎంపికచేసిన లబ్ధిదారులకు ఈ మురుగుశుద్ధి వాహనాలను అందజేశారు.

## క్లీనింగ్ యంత్రాలను ప్రారంభించిన జగన్



తాడేపల్లి: క్లీనింగ్ యంత్రాలను ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇవాళ ప్రారంభించారు. క్యాంప్ ఆఫీసు వద్ద జెండా ఊపి వాహనాలను ప్రారంభించారు. స్వచ్ఛత ఉద్యమి యోజన పథకం కింద స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ ద్వారా ఎంపిక చేయబడిన లబ్ధిదారులకు 100 మురుగు శుద్ధి వాహనాలను అందజేసే కార్యక్రమాన్ని క్యాంపు కార్యాలయం వద్ద లాంఛనంగా జెండా ఊపి ప్రారంభించారు. అంతకు ముందు క్లీనింగ్ మెషీన్ వాహనాల పనితీరును అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సాంఘిక సంక్షేమశాఖ మంత్రి మేరుగు నాగార్జున, ఎంపీలు వి. విజయసాయిరెడ్డి, నందిగం సురేష్, పురపాలక, పట్టణాభివృద్ధిశాఖ స్పెషల్ సీఎస్ వై. శ్రీలక్ష్మి, సాంఘిక సంక్షేమశాఖ ముఖ్య కార్యదర్శి జి. జయలక్ష్మి, ఇతర ప్రజా ప్రతినిధులు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## నేడు నంద్యాల, వైఎస్సార్ జిల్లాల్లో సీఎం జగన్ పర్యటన



తాడేపల్లి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గురువారం నంద్యాల, వైఎస్సార్ జిల్లాల్లో పర్యటించనున్నారు. నంద్యాల జిల్లాలో నిర్మించిన అవుకు రెండో టన్నెల్‌ను సీఎం జగన్ జాతికి అంకితం చేయనున్నారు. అనంతరం కడప పెద్దదర్గా ప్రధాన ఉరుసు ఉత్సవాల్లో ఆయన పాల్గొంటారు. ఇందుకోసం గురువారం ఉదయం 10గంటలకు తాడేపల్లిలోని తన నివాసం నుంచి బయలుదేరి నంద్యాల జిల్లా అవుకు మండలం మెట్టుపల్లికి సీఎం జగన్ చేరుకుంటారు. అక్కడి నుంచి అవుకు రెండో టన్నెల్ వద్దకు చేరుకుని నీటిని విడుదల చేసి.. ఆ టన్నెల్‌ను జాతికి అంకితం చేస్తారు. అక్కడ ఏర్పాటు చేసిన ఫొటో ఎగ్జిబిషన్‌ను పరిశీలించిన అనంతరం పైలాన్‌ను ఆవిష్కరిస్తారు. అనంతరం అక్కడి నుంచి బయలుదేరి కడప చేరుకుంటారు. పెద్దదర్గా ప్రధాన ఉరుసు ఉత్సవాల్లో పాల్గొంటారు. సాయంత్రానికి తాడేపల్లికి చేరుకుంటారు.

## రైతన్నను రాజు చేయడమే ..
# ఆల్ తెలుగు ప్రజా పార్టీ లక్ష్యం

### వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ కటికల శివ భాగ్య రావు



ఆల్ తెలుగు ప్రజా పార్టీ - ATPP



విజయవాడ నవంబర్ 29, ప్రజాపాలన బ్యూరో: వ్యవసాయ రంగంలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకొచ్చి రైతును రాజు చేయడం కోసం ఆల్ తెలుగు ప్రజా పార్టీ కృషి చేస్తుందని ఆ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ కటికల శివ భాగ్య రావు అన్నారు. బుధవారం ఆయన ప్రజాపాలనతో మాట్లాడుతూ . తమ పార్టీ అధికారంలోకి వస్తే, రైతు సంక్షేమానికి పెద్దపీట వేస్తామని పేర్కొన్నారు. చిన్న, సన్న కారు రైతులను గుర్తించి వ్యవసాయానికి రాయితీలు ఇచ్చి ప్రోత్సహిస్తామన్నారు. అదేవిధంగా భూసార పరీక్షలు చేయించి భూమి సాంద్రతకు అనుకూలమైన పంటలు పండించుకొని రైతులు ఆర్థికంగా ఎదిగే విధంగా ప్రణాళిక చేపట్టినట్లు ఆయన పేర్కొన్నారు. వ్యవసాయ రంగాన్ని ప్రోత్సహించడం కోసం నాణ్యమైన విత్తనాలు, ఎరువులు ఉచితముగా ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. రాష్ట్రంలో భూమిలేని వ్యవసాయ కూలీలు ఉండకూడదని భావించి మూడెకరాల భూమి ఇవ్వనున్నట్లు తెలిపారు. రైతుల పండించిన ధాన్యాన్ని మార్కెటింగ్ చేయడం కోసం జాతీయ అంతర్జాతీయ స్థాయిలో వారి ఉత్పత్తులు విక్రయించుకోవడం కోసం మార్కెటింగ్ ను ఏర్పాటు చేస్తామన్నారు. రాష్ట్రం సస్యశ్యామలం కోసం, రైతుల కుటుంబాల్లో ఆర్థిక స్వేచ్ఛ కోసం, రైతుల శ్రమకు తగిన ఫలితాన్ని ఇవ్వడం కోసం ఆల్ తెలుగు ప్రజా పార్టీ నిరంతరం కృషి చేస్తుందన్నారు.

# చింతపల్లిలో" రెడ్ గోల్డ్"...!

### ఆంధ్రప్రదేశ్‌లోని చింతపల్లెలో వికసించిన కుంకుమ పువ్వులు



చింతపల్లె: 'రెడ్ గోల్డ్' అని పిలవబడే, ఈ కుంకుమపువ్వు ప్రస్తుతం మన దేశంలో జమ్మూ, కాశ్మీర్‌లోని శ్రీనగర్‌తో పాటు, కిష్త్వార్ జిల్లాల్లోని పాంపోర్ ప్రాంతంలోని హిమాలయ పర్వత శ్రేణులలో మాత్రమే పండిస్తున్నారు. దీని ధర అక్షరాలా కేజీ 2 లక్షల రూపాయలు. ఇది ఒక రకమైన ఖరీదైన సుగంధ ద్రవ్యము. ఇరిడాసే కుటుంబానికి చెందిన ఈ కుంకుమ పువ్వును ప్రధానంగా శీతల ప్రదేశాల్లో పండిస్తారు. (మిగతా 2లో..)



### జనజీవన స్రవంతిలో చేరడానికి అంగీకరించిన ఈశాన్య భారత ఉగ్రవాద సంస్థ: హెూం మంత్రి అమిత్ షా

ఢిల్లీ: ఈశాన్య ప్రాంతంలో శాశ్వత శాంతి నెలకొల్పేందుకు ప్రధాని నరేంద్ర మోదీ ప్రభుత్వం చేస్తున్న అవిశ్రాంత ప్రయత్నాలకు కొత్త అధ్యాయం చేరింది. మణిపూర్‌లోని సాయుధ తీవ్రవాద సంస్థ UNLF హింసను విడిచిపెట్టి ప్రధాన జనజీవన స్రవంతిలో చేరడానికి అంగీకరించిందని కేంద్ర హెూం మంత్రి అమిత్ షా ప్రకటించారు. ఈ మేరకు యుఎన్ఎల్ఎఫ్ శాంతి ఒప్పందంపై సంతకం చేసిందని ఆయన చెప్పారు. ఈమేరకు ట్విట్టర్ %ఇ% సోషల్ మీడియా వేదికగా కొన్ని చిత్రాలను పంచుకున్నారు. బుధవారం న్యూఢిల్లీలో యునైటెడ్ నేషనల్ లిబరేషన్ ఫ్రంట్ శాంతి ఒప్పందంపై సంతకం చేసిందని అమిత్ షా పేర్కొన్నారు.

# పొన్నూరులో రంజుగా రాజకీయాలు..

### తాజా, మాజీ ఎమ్మెల్యేల మధ్య పేలుతున్న మాటల తూటాలు




పొన్నూరు: అక్కడ అభివృద్ధి ఏదైనా రాజకీయం కావాల్సిందే..! అధికార, ప్రతిపక్ష పార్టీ నేతల ఆరోపణలు, ప్రత్యారోపణల మధ్య నలగాల్సిందే..! అభివృద్ధిని అడ్డుకుంటున్నారని అధికార పక్షం వాదిస్తుంటే, అభివృద్ధి పేరుతో రాజకీయం చేస్తున్నారని ప్రతిపక్షం ధ్వజమెత్తుతోంది. అభివృద్ధి మాట దేవుడెరుగు గానీ, రాజకీయ నేతల హడావుడితో మాత్రం సామాన్యులు సతమతమవుతున్నారు. పొన్నూరులో రాజకీయం రంజుగా సాగుతుంది. అధికార పార్టీ వైసీపీ, ప్రతిపక్ష తెలుగు దేశం పార్టీ టినేతలు నువ్వా నేనా అంటూ ఢీ కొడుతున్నారు. నియోజకవర్గంలో ఏ అభివృద్ధి జరిగినా రాజకీయాలు చుట్టుముడుతున్నాయి. (మిగతా 2లో..)

## గడువులోగా ఇల్లు పూర్తి కావాల్సిందే.. మహమ్మద్ దివాన్ మైదీన్




శ్రీకాకుళం, నవంబర్ 29: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పేదలందరికీ నిర్మిస్తున్న ఇళ్ళు గడువులోగా పూర్తి కావాల్సిందేనని రాష్ట్ర గృహనిర్మాణ శాఖ ప్రత్యేక కార్యదర్శి మహమ్మద్ దివాన్ మైదీన్ అన్నారు. ఇవాళ శ్రీకాకుళం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన జిల్లాస్థాయి గృహనిర్మాణ అధికారుల సమీక్షా సమావేశంలో జిల్లా కలెక్టర్ శ్రీకేశ్ లాఠకర్ తో కలిసి ఆయన పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ తో కలిసి వివిధ మండలాల ప్రగతిని సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. లక్ష్య సాధనలో వెనుకంజ వేసే సిబ్బంది, ఇంజినీరింగ్ అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రాష్ట్రంలో గృహనిర్మాణ ప్రగతిలో శ్రీకాకుళం జిల్లా మూడవ స్థానం నుంచి నాల్గవ స్థానం వచ్చిందన్నారు. పారదర్శకంగా సేవలు అందించటంలో గృహనిర్మాణ శాఖ అగ్రస్థానంలో ఉంటుందన్నారు. మెగా హౌసింగు డ్రైవ్ లో గృహాల నిర్మాణం పూర్తిచేసే కార్యక్రమంలో భాగంగా జిల్లాలో సచివాలయం వారీగా ఇంజనీరింగు అసిస్టెంట్లకు లక్ష్యం కేటాయించడమైనదని, లక్ష్యాలు పూర్తి చేయుటకు మండల ప్రత్యేక అధికారులు, మండల అభివృద్ధి అధికారులు, హౌసింగ్, విద్యుత్ శాఖ అధికారులు, మునిసిపల్ కమిషనర్లు సమన్వయంతో పనిచేసి లక్ష్యాన్ని ఇచ్చిన గడువులోగా పూర్తిచేయాలని తెలిపారు.



# వైసీపీ ప్రభుత్వ అరాచక పాలనకు చరమగీతం పాడాల్సిందే..

## టిడిపి బాపట్ల నియోజకవర్గఇంచార్జ్ వేగేశన నరేంద్ర వర్మ

## ప్రజల సమస్యలను పట్టించుకోని వైసిపి

## అరాచక వైసిపి ప్రభుత్వాన్ని గద్దె దింపుదాం





బాపట్ల జిల్లా, నవంబర్ 29, ప్రజాపాలన : ప్రజా సమస్యల ను పట్టించుకోకుండా, నియం తృత్వ ధోరణిలో వ్యవహరిస్తూ, అరాచక పాలన కొనసాగిస్తున్న వైసిపి ప్రభుత్వాన్ని గద్దె దింపి, వైసిపి అరాచక పాలనకు చర మగీతం పాడాల్సిన సమయం ఆసన్నమైందని, తెలుగుదేశం పార్టీ బాపట్ల నియోజకవర్గం ఇంచార్జ్ వేగేశన నరేంద్ర వర్మ అన్నారు. బాపట్ల నియోజక వర్గంలోని ప్రతి ఇంటికి, తెలు గుదేశం పార్టీని చేరువ చేయడ మే లక్ష్యంగా, తెలుగు దేశం పార్టీ బాపట్ల నియోజక వర్గ ఇంచార్జ్ వేగేశన నరేంద్ర వర్మ, ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న, ఇంటింటికి తెలుగుదేశం, మీ మాటే - నా బాట,భవిష్యత్ కు గ్యారంటీ కార్యక్రమంలో భాగం గా, బాపట్ల పట్టణం లోని 7వ వార్డ్ లో తెలుగుదేశం పార్టీ నాయకులతో కలసి,తెలుగుదే శం పార్టీ విధి విధానాలను ప్రజలకు వివరిస్తూ, మహిళల కు చీర, నిత్యావసర వస్తువులు తెచ్చుకునే సంచి, తన గురించి తెలియజేసే కరపత్రాన్ని అందజే సి, ఆశీర్వదించమని కోరారు. అనంతరం భవిష్యత్ కు గ్యారం టీ పత్రాలలో, వారి కుటుంబ సభ్యుల వివరాలు నమోదు చేసుకుని, భవిష్యత్తు గ్యారెంటీ సంక్షేమ పథకాలు గురించి వివ రించారు. ఈ సందర్భంగా టీడీ పీ ఇంచార్జ్ నరేంద్ర వర్మ మాట్లా డుతూ, పది రోజుల క్రితం వర్షం పడితే, ఇప్పటి వరకు వర్షపు నీరు పారుదల లేక, ఎక్కడి క క్కడే నీరు నిల్వ ఉండటం వల న వార్డ్ ప్రజలు తీవ్ర ఇబ్బందుల కు గురి అవుతున్నారన్నారు. పాములు ఎక్కువగా సంచరిం చటం వలన, వార్డు ప్రజలు భ యం గుప్పెట్లో అల్లాడుతున్నా రని,అదేవిధంగా మురుగు నీరు నిల్వ ఉండి, దుర్వాసన వెదజ ల్లటం తోపాటు, దోమలు వ్యాప్తి తో, ప్రజలు అనారోగ్యంకు గురి అవుతున్నారన్నారు. వైసిపి అధికారం చేపట్టి నాలుగున్నర సంవత్సరాలు గడుస్తున్నప్ప టికీ, సిమెంట్ రోడ్ ఒక్కటి కూ డా వార్డ్ నందు వేయలేదని, వార్డ్ లో విద్యుత్ స్తంభాలకు లైట్ లు లేని దుస్థితి నెలకొన్న దని, డ్రైనేజీ లు పూడి పోయి అస్తవ్యస్తం గా వున్నాయన్నా రు. వాటిని శుభ్రం చేయమని మున్సిపల్ కమీషనర్ కి, వార్డ్ ప్రజలు విన్నవించుకోగా చూసి వెళ్ళిపోతున్నారే తప్ప, కనీసం పట్టించుకోవడం లేదని ప్రజలు వాపోయారన్నారు. వార్డ్ వాలం టీర్ నెల మొదటిలో పెన్షన్ ఇవ్వటానికి వస్తారు తప్పితే, అధికారులు ఎవరూ రారని, సమస్యలను పట్టించుకొనే నాధుడే లేరని, ప్రజలు వాపో తున్నారన్నారు. చెత్త పన్ను నెలకు రూ. 150లు వసూలు చేస్తున్నారే కానీ, 15రోజులకు ఒకసారి చెత్తను తీసుకు వెళు తున్నారని, ఇదేమని అడిగితే, పారిశుధ్య కార్మికులు తక్కువ గా వున్నారని, అధికారులు చెపుతున్నారని, వార్డు ప్రజలు వాపోయారన్నారు. ప్రజల సమస్యలను పట్టించుకోని, వైసిపి ప్రభుత్వంకు, ప్రజలు రాబోయే రోజులలో ఓటుతో తగిన గుణపాఠం చెప్పాలని, తెలుగుదేశం పార్టీ ని గెలిపిం చాలని నరేంద్ర వర్మ కోరారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు నక్క నాగేశ్వ రరావు, మహ్మద్ ఖాన్, మస్తాన్ వలి, యలమందమ్మ , ఫరీద్ మస్తాన్, కొల్లూరి వెంకట్రావు, సురగాని శేఖర్, హనుమాన్ జి,కేసాని శ్రీనివాసరావు,రాజు , కాలేషా సాంబశివరావు, సోమ ల ప్రసాదు,ఏడుకొండలు, ధర్మా రావు, రామకృష్ణారెడ్డి, తెలుగు దేశం పార్టీ నాయకులు, కార్యక ర్తలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## బాపట్ల నియోజకవర్గం ప్రజలకు అండగా నిలిచిన్ననరేంద్ర వర్మ

**ప్రతి ఇంటికి వెలుగుగా నిలబడ్డ నరేంద్ర వర్మ**

**ఇంటింటికి వెళ్లి ప్రజల కష్టాలను చూస్తున్న నరేంద్ర వర్మ**

**వైసిపి నాలుగు సంవత్సరాల పాలన శూన్యం.**

**వైసిపి ప్రభుత్వంలో ముఖ్య సూత్రం విబజించు పాలించు.**

**ఎస్సీ ,ఎస్టీ ,బీసీలకు ఏ ప్రభుత్వంలో జరగని అన్యాయం వైసీపీ ప్రభుత్వంలో జరిగింది.**

**పదవులు వారికి పనులు వీరికి,ప్రజల మనోభావాన్ని దెబ్బతీసిన వైసిపి ప్రభుత్వం.**

**నమ్మి మోసపోయాం అంటు ఆవేదన వ్యక్తపరుస్తున్న ప్రజలు.**

బాపట్ల నియోజకవర్గం లో గెలుపు నరేంద్ర వర్మదేనని ప్రతి ఇంటింటా ఇదే మాట మారు మ్రోగుతుంది ఈసారి వైసీపీ ప్రభుత్వానికి బుద్ధి చెప్పేవిధంగా బాపట్ల నియోజకవర్గం ప్రజలుఅందరు కలిసి ఐక్యతతో నరేంద్ర వర్మని గెలిపించుకొని అభివృద్ధి పదంలో ముందుకు నడవాలని ఆశిస్తున్న బాపట్ల నియోజకవర్గం ప్రజలు.





**బాపట్ల మండలం,ముత్తాయపాలెం స్కూల్ కాంప్లెక్స్ కు (పాఠశాల సముదాయమునకు)21 కుర్చీలను బహుకరిస్తున్న వి. రామరాజు ప్రసాద్ , ప్రధానోపాధ్యాయులు పాండురంగాపురం మరియు ముత్తాయిపాలెం ప్రాథమిక పాఠశాల ఎల్.ఎఫ్.ఎల్ ప్రధానోపాధ్యాయులు గురజాల శ్రీనివాసరావు లు కాంప్లెక్స్ చైర్ పర్సన్ డి లక్ష్మీ సామ్రాజ్యం కు అందజేస్తున్నటువంటి దృశ్యం.**

## గడువులోగా ఇల్లు పూర్తి కావాల్సిందే.. మహమ్మద్ దివాన్ మైదీన్

(మొదటి పేజీ తరువాయి)

నిర్మాణంలో జాప్యం జరగకుండా అవసరమైన సామాగ్రిని ముందస్తుగా ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఇల్లు నిర్మాణాలు పూర్తి చేసి అవసరమైన వసతులను కల్పించాలని ఆయన అన్నారు. ఇళ్ల నిర్మాణాలు పూర్తిచేయడంలో జాప్యం జరగరాదని ఆయన స్పష్టం చేశారు. నిర్మాణం పూర్తి చేసిన పనులకు సంబంధించిన బిల్లులను వెంటనే అప్లోడ్ చేయాలని, నిధుల సమస్య లేనందున బిల్లుల తక్షణ చెల్లింపులకు చర్యలు తీసుకుంటామన్నారు. సమీక్షా సమావేశంలో జిల్లా కలెక్టర్ శ్రీకేశ్ లాఠకర్ మాట్లాడుతూ.. నిర్దేశించిన లక్ష్యాల మేరకు హౌసింగు సకాలంలో పూర్తిచేయుటకు ప్రభుత్వం లక్ష్యాలను నిర్దేశించిందని, లక్ష్యాలను అధికారులు గడువులోపల పూర్తిచేయాలని తెలిపారు. నవరత్నాలలో భాగంగా పేదలందరకీ ఇళ్ళు పథకం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాతంగా తీసుకుందన్నారు. లబ్ధిదారులకు ఇల్లు నిర్మాణంలో వేగవంతం చేసే విధంగా అధికారులు లబ్దిదారులకు ప్రేరణ కలిపించాలన్నారు. అధికారులు మండల స్థాయిలో సమీక్ష సమావేశాలు ఏర్పాటు చేసి ఇల్లు నిర్మాణ లబ్దిదారుల లోటు పాటుల వివరాలను తెలుసుకొని అధిగమించాలన్నారు. సచివాలయాల ఇంజినీరింగ్ అసిస్టెంట్ కూడా లబ్దిదారుల ఆధ్వర్యంలో ఇల్లు నిర్మాణాలపై సమీక్ష సమావేశాలు ఏర్పాటు చేసి ప్రేరణ కల్పించాలన్నారు. లబ్దిదారులకు నిర్మాణ దశలో ఉన్న పనులకు ఎంత మేర బిల్లుల చెల్లింపులు జరిగినవి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశంలో అసిస్టెంట్ కలెక్టర్ రాఘవేంద్ర మీనా, గృహ నిర్మాణ సంస్థ పథక సంచాలకులు ఎన్.గణపతి, పలాస ఆర్డీఓ భరత్ నాయక్, డ్వామా పీడీ చిట్టిరాజు, మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ చల్లా ఓబులేసు, ఆర్ డబ్ల్యూ ఎస్ ఎస్ఈవీవీఎస్ ప్రసాద్, ఉప కార్యనిర్వాహక ఇంజినీర్ నాగేశ్వరరావు, అర్బన్ సహాయ ఇంజినీర్ గణేష్, సచివాలయ ఇంజనీరింగ్ అసిస్టెంట్ సిబ్బంది, ఇతర సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పొన్నూరులో రంజుగా రాజకీయాలు

(మొదటి పేజీ తరువాయి)

మొదట ఆటో నగర్ ఏర్పాటు ఎమ్మెల్యే కిలారి రోశయ్య, మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర మధ్య చిచ్చు పెట్టింది. ఆలయ భూముల్లో ఉద్దేశపూర్వకంగానే ఆటో నగర్ ఏర్పాటు చేస్తున్నారని ధూళ్లిపాళ్ల ఆరోపించారు. అంతేకాదు షాపింగ్ కాంప్లెక్స్ పేరుతో ఎమ్మెల్యే కిలారి అవినీతికి పాల్పడుతున్నాడని విమర్శించారు. అక్కడితో ఆగలేదు ఈ పంచాయితీ. అవినీతి జరగలేదని సాక్షి భావన్నారాయణ స్వామి ఆలయంలో ప్రమాణం చేశారు ఎమ్మెల్యే రోశయ్య. దీంతో ఆటో నగర్ ఏర్పాటు రెండు పార్టీల మధ్య పెద్ద చిచ్చు రేపింది. ఆరోపణలు, ప్రత్యారోపణలు పెద్ద ఎత్తున సాగాయి. కొంత కాలం తర్వాత రాజకీయ విమర్శల జడివాన తగ్గిందిలే అనుకుంటుండగానే పొన్నూరులోని మెయిన్ రోడ్డు విస్తరణ రాజకీయ నేతల మధ్య విబేధాలకు కారణమైంది. వైసీపీ నేతలకు, కార్యకర్తలకు అనుకూలంగా రోడ్డు విస్తరణ చేస్తున్నారంటూ ధూళిపాళ్ల ఆరోపించారు. స్థానికులు కనీసం తమ వస్తువులను సర్దుకునే సమయం కూడా ఇవ్వకుండా ప్రొక్లైనర్లతో పడేశారని ధ్వజమెత్తారు. అంతేకాదు వర్షాలు పడి అసంపూర్ణ పనులతో స్థానికులు నష్టపోయినా ఎమ్మెల్యే పట్టించుకోలేదని విమర్శించారు దూళిపాళ్ల. అయితే ప్రతిపక్ష నేత ఆరోపణలను ఎమ్మెల్యే కిలారి రోశయ్య ధీటుగానే సమాధానం ఇస్తున్నారు. గత పాతికేళ్లుగా ఎమ్మెల్యేగా ఉన్న ధూళిపాళ్ల పొన్నూరు మెయిన్ రోడ్డు ను కూడా విస్తరించ లేకపోయారన్నారు ఎద్దేవా చేశారు. తాను ఎన్నికల ముందు ఇచ్చిన హామీలో భాగంగా విస్తరణ పనులు చేస్తుంటే అడ్డుకుంటున్నారని ప్రత్యారోపణ చేశారు. ఇద్దరి మధ్య ఆరోపణలకు ఆటో నగర్ పోయి మెయిన్ రోడ్డు విస్తరణ వచ్చిందని స్థానికులు బాహాటంగానే చెప్పుకున్నారు. ఇలా ప్రతి అంశంపైనా ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యే కస్సుమంటూ కాలుదువ్వటంపై స్థానికులు ఆశ్చర్య పోతున్నారు. తాజాగా నవంబర్ నెలలో మెయిన్ రోడ్డు విస్తరణ చేపట్టి 100 రోజులైనా పూర్తి కాలేదని ఆరోపిస్తూ ధూళిపాళ్ళ, జనసేన నేతలతో కలిసి మహా ధర్నా నిర్వహించారు. ఆ మరుసటి రోజే ధూళిపాళ్ళపై హత్యాయత్నం కేసు నమోదైంది. సంగం డెయిరీ వద్దకు బోనస్ అడగటానికి వచ్చిన రామునిపై దాడి చేశారని ఫిర్యాదు రావటంతో కేసు నమోదు చేశారు స్థానిక పోలీసులు. అయితే ఈ కేసులో హైకోర్టు ధూళిపాళ్లకు ముందస్తు బెయిల్ మంజూరు చేసింది. సంగం డెయిరీ ప్రతిష్టను దిగజార్చేందుకే తప్పుడు కేసులు పెడుతున్నారని ధూళిపాళ్ళ మండిపడ్డారు. రాజకీయాలు ఎలా ఉన్నా ప్రజా సమస్యలు మాత్రం పరిష్కారం కావటం లేదంటున్నారు నియోజకవర్గ ప్రజలు. ఎన్నికలు సమీపిస్తున్న కొద్దీ వచ్చే ఎన్నికల్లో గెలుపుకోసమే రాజకీయ పార్టీలు పని చేస్తున్నాయని ప్రజలు అనుకుంటున్నారు. ఇద్దరి నేతల వాదోపవాదాలు ఎలా ఉన్నా, ప్రజలు మాత్రం అభివృద్ధి చేయాలంటూ డిమాండ్ చేస్తున్నారు.

# చింతపల్లిలో" రెడ్ గోల్డ్"...!

(మొదటి పేజీ తరువాయి)

ప్రపంచంలోనే అత్యంత ఖరీదైన మసాలాగా చెప్పుకునే కుంకుమ పువ్వులు విశాఖ మన్యంలో వికసించి గిరిజన ఏజెన్సీకి ఉజ్వల భవిష్యత్‌ను ప్రసాదించాయి. విశాఖ నుండి 100 కిలోమీటర్ల దూరంలోని అల్లూరి సీతారామరాజు జిల్లా చింతపల్లిలో కుంకుమ పెంపకానికి చేసిన ప్రయోజనాలు ఫలించి అవి వికసించాయి. చింతపల్లిలోని ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా కేంద్రంలోని శాస్త్రవేత్తలు ఈ కుంకుమ పంటను పండించడంలో విజయం సాధించారు. ప్రస్తుతం ఈ అత్యంత ఖరీదైన పువ్వులు వికసించి, లోయకు మరింత వన్నె తెస్తున్నాయి.


రెడ్ గోల్డ్‌గా పిలవబడే ఈ పువ్వు ధర కేజీ 2 లక్షల రూపాయలు

'రెడ్ గోల్డ్' అని పిలవబడే, ఈ కుంకుమపువ్వు ప్రస్తుతం మన దేశంలో జమ్మూకాశ్మీర్‌లోని శ్రీనగర్‌తో పాటు, కిష్త్వార్ జిల్లాల్లోని పాంపోర్ ప్రాంతంలోని హిమాలయ పర్వత శ్రేణులలో మాత్రమే పండిస్తున్నారు. దీని ధర అక్షరాలా కేజీ 2 లక్షల రూపాయలు. ఇది ఒక రకమైన ఖరీదైన సుగంధ ద్రవ్యము. ఇరిడాసే కుటుంబానికి చెందిన ఈ కుంకుమ పువ్వును ప్రధానంగా శీతల ప్రదేశాల్లో పండిస్తారు. చింతపల్లితో పాటు అల్లూరి సీతారామరాజు జిల్లాలో కొన్ని ప్రాంతాల్లో ఈ పంటకు అనుకూలమైన వాతావరణం ఉన్నట్టు శాస్త్రవేత్తలు గుర్తించారు. కుంకుమపువ్వులో ఉపయోగపడే ప్రధాన భాగం %--% ఎర్ర కేసరాలు. ఒక కిలో ఎర్ర కేసరాలు తయారు చేయాలంటే కనీసం రెండు లక్షల పూలు అవసరమవుతాయి. అందుకే కుంకుమ పువ్వు ప్రపంచంలోనే అత్యంత ఖరీదైన సుగంధ ద్రవ్యముగా పేరు గడించింది. ఈ ఎర్ర కేసరాలు రుచికి కొద్దిగా చేదుగా, తియ్యగా వుంటాయి. కుంకుమ పువ్వు గర్భిణులు ఆహారంలో తీసుకుంటే పుట్టే బిడ్డ తెల్లగానో, ఎర్రగానో పుడతుందని ప్రగాఢ నమ్మకం కూడా ఉంది..

కుంకుమ పువ్వు డిమాండ్ 100 టన్నులు కాగా.. ఉత్పత్తి 4.46 టన్నులే

మన దేశంలో కుంకుమపువ్వుకు విపరీతమైన డిమాండ్ ఉంది. భారత దేశంలో 100 టన్నులు డిమాండ్ ఉంటే ఉత్పత్తి మాత్రం 4.46 టన్నులు మాత్రమే. ఇది కూడా జమ్మూ, కాశ్మీర్‌లలో 2,825 హెక్టార్ల విస్తీర్ణంలో మాత్రమే సాగు అవుతున్న పంట. ఇక ప్రపంచవ్యాప్తంగా చూస్తే కుంకుమపువ్వు వార్షిక ఉత్పత్తి సంవత్సరానికి 300 టన్నులు మాత్రమే. మన దేశంలోనే దీని వినియోగం ఎక్కువ ఉంటుంది. ఈ ఖరీదైన కుంకుమపువ్వు సాగు ఉత్పత్తిలో ఇరాన్ ది ఫస్ట్ ప్లేస్ కాగా.. రెండో స్థానంలో స్పెయిన్.. మన భారతదేశం మూడో స్థానంలో ఉన్నాయి.

## నాటు సారా స్థావరాలపై మెరుపు దాడులు



ప్రత్తిపాడు ప్రజాపాలన ప్రతినిధి.:కాకినాడ జిల్లా ప్రత్తిపాడు స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో స్టేషన్ పరిధిలో నిర్వహించిన దాడుల్లో పలువురిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఈబీ సీఐ పి.అశోక్ తెలిపారు. ప్రత్తిపాడు మండలం పెదశంకర్లపూడిలో వెయ్యి లీటర్ల బెల్లపు ఊటను ధ్వంసం చేసి పది లీటర్ల సారా స్వాధీనం చేసుకుని ఆరుగురిపై పరారీ కేసు నమోదు చేసినట్లు వివరించారు.ప్రత్తిపాడు మండలం కె.మిర్తివాడలో ఆరు వందల లీటర్ల బెల్లపు ఊటను ధ్వంసం చేసి బురదకోటకు చెందిన మహిళపై పరారీ కేసు నమోదు చేశారు.ఈ దాడుల్లో కాకినాడ జిల్లా ఎస్ఈబి పోలీస్ ఇన్స్పెక్టర్ పి. సునీల్ కుమార్,స్థానిక ప్రత్తిపాడు పోలీస్ ఎస్సై ఎం.పవన్ కుమార్,ఎస్ఈబి ఎస్సై బి.శ్రీనివాసరావు,డిటీఎఫ్ ఎస్ఈబి ఎస్సై జె.విజయ్ కుమార్ మరియు కాకినాడ జిల్లా ఇంటిలిజెన్స్ వింగ్ ఎస్ఈబి ఇన్స్పెక్టర్ కె.గిరిధర్ మరియు సిబ్బంది పాల్గొన్నారు .

## ఉద్యోగుల లెక్కల ఆరా తీస్తున్న ఎన్నికల సంఘం


నెల్లూరు, నవంబర్ 29, :మరో నాలుగునెలల్లో సార్వత్రిక ఎన్నికలు జరగనున్నాయి. వాటితో పాటు ఏపీ అసెంబ్లీ ఎన్నికలు జరుగుతాయి. అందుకే ఏపీలోనూ ఎన్నికల సంఘం ఎన్నికల సన్నాహాలు ప్రారంభించింది. ఇప్పటికే ఓటర్ల జాబితా సవరణ చేస్తోంది. దీనిపై వచ్చే వివాదాల సంగతి పక్కన పెడితే ఎన్నికల సిబ్బంది ఎంపికపై ఈసీ దృష్టి పెట్టింది. అందులో భాగంగా ఎన్నికల నిర్వహణలో పాలు పంచుకునే ఉద్యోగుల వివరాలను ఈసీ కో?ంది. జిల్లాల్లోని అన్నిశాఖల వివరాలు, కేటగిరీల వారీగా పంపాలని కోరారు. అన్నిశాఖల అధికారులతోపాటు ఎన్నికల సంఘం ఆదేశాలతో విద్యాశాఖాధికారులు ఉపాధ్యాయుల వివరాలు కేటగిరీలవారీగా సేకరించి పంపనున్నారు. ఏపీ ప్రభుత్వం ఎన్నికల నిర్వహణ అంశంలో ఉపాధ్యాయుల్ని దూరం పెట్టాలని అనుకుంటోంది. అందు కోసం 2022 నవంబరు 29న విద్యా హక్కు చట్టంలోని నిబంధనలకు వైసీపీ ప్రభుత్వం సవరణలు చేసింది. టీచర్లకు బోధన, విద్యా సంబంధిత అంశాలు మినహా ఎలాంటి బోధనేతర పనులు అప్పగించకూడదంటూ అప్పట్లో జీవో జారీచేసింది. ఒకవేళ ఏవైనా తప్పనిసరి పరిస్థితులు ఏర్పడి అదనపు సిబ్బంది అవసరమైతే... అన్ని శాఖల ఉద్యోగులను వినియోగించిన అనంతరం అవసరమైతే మాత్రమే టీచర్ల సేవలు వాడుకోవాలని స్పష్టంచేసింది. ఎన్నికలు ఎప్పుడు జరిగినా ఉపాధ్యాయులే ఎక్కువగా కీలక బాధ్యతలు నిర్వహిస్తూ ఉంటారు. అందుకే ఈసీ ప్రత్యేకంగా ఈ విషయాన్నితన ఉత్తర్వుల్లో పేర్కొంది. 2024 అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికల్లో ఉపాధ్యాయులను పీవోలుగా, ఏపీవోలుగా, ఇతర పోలింగ్ అధికారులుగా విధుల్లోకి తీసుకోవడంపై సంసిద్ధత జాబితాను సిద్ధం చేయాలంటూ ఎంఈవోలను కోరుతూ జిల్లా విద్యాశాఖాధికారులు ఆదేశాలు జారీ చేశారు. ఆ వివరాలు క్యాడర్‌వైజ్‌గా డిసెంబరు 25లోపు జిల్లా ఎన్నికల అధికారికి పంపాలని జిల్లా ప్రజాపరిషత్, మున్సిపల్, మోడల్ స్కూల్, ఇతర పాఠశాలల యాజమాన్యాలకు ఆదేశాలు పంపారు. మరో వైపు కారణాలు ఏవైనా టీచర్లకు ఎన్నికల విధులు అప్పగించేందుకు ఏపీ ప్రభుత్వం వ్యతిరేకంగా ఉంది. అందుకే టీచర్లకు బదులుగా సచివాలయ సిబ్బందిని ఎన్నికలకు వినియోగించుకోవాలని ఈసీకి సూచించే అవకాశం ఉంది. అయితే నిబంధనల ప్రకారం.. బోధనేతర పనులు అప్పగించకూడదని ఏపీ ప్రభుత్వం చేసిన చట్టం ఏపీకే పరిమితం. ఎన్నికల సంఘానికి వర్తించదు. ఎన్నికల విధుల నుంచి ఎవరికైనా మినహాయింపు ఇవ్వాలంటే ఎన్నికల కమిషనే దానిపై నిర్ణయం తీసుకోవాలి. రాష్ట్రవ్యాప్తంగా అన్ని శాఖల నుంచి ఎంత మంది ఉద్యోగులు అందుబాటులో ఉన్నారు.... ఎంతమంది ఎన్నికల విధులకు అవసరం అనే అంశాన్ని ప్రాతిపదికగా తీసుకుని ఎవరికైనా మినహాయింపు ఇవ్వాలా వద్దా అనేది ఎన్నికల కమిషన్ నిర్ణయిస్తుంది.

## మురారిలో వెంకటేశ్వర కాకతీయ కళ్యాణమండపం ప్రారంభోత్సవంలో పరిటాల శ్రీరామ్



గండేపల్లి ప్రజాపాలన ప్రతినిధి. :గండేపల్లి మండలం మురారి గ్రామంలో ప్రజలందరి సహకారంతో నిర్మించిన శ్రీ వెంకటేశ్వర కాకతీయ కళ్యాణమండపం ప్రారంభోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి దివంగత టిడిపి నేత పరిటాల రవి రాప్తాడు మాజీ శాసనసభ్యురాలు పరిటాల సునీత కుమారుడు పరిటాల శ్రీరామ్ హాజరయ్యారు. ఆయనను ఘనంగా సత్కరించిన మురారి గ్రామ టిడిపి అధ్యక్షులు సుంకవిల్లి రాజారావు (రాజు) ఈ కార్యక్రమంలో తిరుమల కాలేజ్ కృష్ణారావు, తొర్రేడు కిషోర్, రాష్ట్ర టిడిపి కార్యదర్శి ఎస్వీఎస్ అప్పలరాజు, గండేపల్లి మండల టిడిపి అధ్యక్షులు పోతుల మోహనరావు, టిడిపి రాష్ట్ర వాణిజ్య విభాగం అధికార ప్రతినిధి కొత్త కొండబాబు, టిడిపి నాయకులు కుంచే తాతాజీ, గోరిజాల వెంకన్న దొర గండేపల్లి మండలం నుంచి విచ్చేసిన నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## దేశ ప్రజలు కాంగ్రెస్‌కు పట్టాం కట్టేందుకు సిద్ధంగా ఉన్నారు : కాంగ్రెస్‌పార్టీ జిల్లా అధ్యక్షుడు వింత సంజీవరెడ్డి



గుడివాడ : దేశ ప్రజలు ఇండియా కుటమికి పట్టం కట్టేందుకు సిద్ధంగా ఉన్నారని కాంగ్రెస్‌పార్టీ జిల్లా అధ్యక్షుడు వింత సంజీవరెడ్డి అన్నారు. బుధవారం స్థానిక అథిది ఇన్ హెూటల్ కాంగ్రెస్‌పార్టీ సమన్వకర్త శిష్టా దత్తతేయలు అధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో జిల్లా అధ్యక్షుడు సంజీవరెడ్డి మాట్లాడతూ రెపు జరగబోయే 5రాష్ట్రల ఎన్నికల్లో కాంగ్రెస్‌పార్టీ విజయదుందభీ మోగిస్తుందన్నారు. తెలంగాణలో కాంగ్రెస్‌కు 80సీట్లు సాధిసుందని దీమాను వ్యక్తం చేశారు. కేంద్రంలో నరెంద్రమోడి పాలన దేశం పూర్తిస్థాయిలో అప్పుల ఊబిలోకి వెళ్ళిపోయిందన్నారు. మన రాష్ట్రంలో ప్రజావేదికను కూల్చివేతతో జగన్‌మోహనరెడ్డి పాలన ప్రాంరభమైయిందన్నారు. జగన్, చంద్రబాబు, పవన్‌కాల్యాణ్‌లు మోడికి ఊడిగం చేస్తున్నరని విమర్శించారు. రాష్ట్రంలో 27లక్షల దొంగ ఓట్లు ఉన్నాయాని ఈసి ప్రకటించడం జగన్‌మోహనరెడ్డి అరాచక పాలనకు నిదర్శనమన్నారు. రాష్ట్రంలో వచ్చే ఎన్నికల్లో ఇండియా కుటమికి చంద్రబాబు మద్దతు ప్రకటిస్తే కలసి పోటి చేస్తామన్నారు. ఎన్‌డిఏ కుటమి వచ్చే ఎన్నికల్లో పరాజయం అవుతుందని, రాహుల్, ప్రియాంక గాంధీల నేతృతంలో దేశంలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధింస్తుందన్నారు. జిల్లాలో కాంగ్రెస్‌పార్టీని బలోపేతం చేస్తామన్నారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి వడ్డాది రాజేష్, జిల్లా నాయకులు గణేష్‌బాబు, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## ఏరియా అసుపత్రిలో పిజి విద్యార్థులకు ట్రైనింగ్ - ఏరియా అసుపత్రి సూపర్‌డైంట్ ఇందరాదేవి



గుడివాడ : అన్నే నరసింహారావు ప్రభుత్వ ఏరియా అసుపత్రిలో డిప్లామ్ నేషనల్ బోర్డ్ డిఎన్‌జి అదేశాల మేరకు 3గురు పిజీ విద్యార్థులు రాజేంద్రప్రసాద్, రాజేష్‌గౌడ్, టి.నమ్రతహైదవిలు జాయిన్ అవ్వడం జరగిందని సూపర్‌డెంట్ ఇందిరాదేవి తెలిపారు. బుధవారం సూపర్‌డెంట్ ఇందిరాదేవి మాట్లాడుతూ అసుపత్రిలో 2సం॥లు ట్రైనింగ్ నిమిత్తం పిజి విద్యార్థులు రావడం జరిగిందన్నారు. గుడివాడ ఏరియా అసుపత్రికి మెడికల్ కాలేజీలు లాగా డిప్లామ్ బోర్డ్ అదేశాలు ఇవ్వడం గొప్ప విషయమన్నారు.

## మహిళా కార్యకర్త దుగ్గిపోగు మరియమ్మకు నివాళి



కలసపాడు ప్రజాపాలన ప్రతినిధి: కలసపాడు మండలం సింగరాయపల్లె గ్రామంలో దళితవాడలో తెలుగుదేశం పార్టీ మహిళా కార్యకర్త దుగ్గిపోగు మరియమ్మ గుండెపోటుతో 29.11.23 స్వగృహంలో మరణించినది ఈమె మరణ వార్త తెలుసుకున్న బద్వేల్ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి బొజ్జ రోషన్న ఆమె కుటుంబాన్ని కి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేయడమైనది ఈ కుటుంబాన్ని కితెలుగుదేశం పార్టీ ఆదుకుంటుందని ఆయన తెలియజేశాడు మండల టిడిపి అధ్యక్షుడు అనంత వెంకట్రామిరెడ్డి, నారాయణరెడ్డి, పట్టాభి రెడ్డి, రవి, సుధాకర్, ఆమె కుటుంబాన్ని సందర్శించి వారి ప్రగాఢ సానుభూతిని తెలియజేయడమైనది

# ముఖ్యమంత్రి జగన్ పాలనలో గడపగడపకు లబ్ధి



నరసాపురం, నవంబర్ 29 (ప్రజాపాలన ప్రతినిధి) :ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పాలనలో ప్రతి గడపకు లబ్ధి చేకూరిందని ప్రభుత్వ చీఫ్ విప్, శాసనసభ్యులు ముదునూరి ప్రసాదరాజు అన్నారు. స్థానిక కోటవద్దపాలెం కొండాలమ్మ గుడి వద్ద నాలుగవ సచివాలయం పరిధిలోని 8, 9 వార్డులకు సంబంధించి బుధవారం జరిగిన వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చినమాట ప్రకారం ప్రతి గడపగడపకు లబ్ధి చేకూరిందని ఆయన అన్నారు. ప్రజలకు మంచి చేస్తున్నందుకే ధైర్యంగా ప్రజల్లోకి వెళ్లి అర్హులందరికీ సంక్షేమ పథకాలు అంద జేశామని ఆయన అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా గతంలో 39 లక్షల పెన్షన్లు ఇచ్చేవారని తమ ప్రభుత్వం వచ్చాక 57 లక్షల పింఛన్లు అందజేస్తున్నామన్నారు. నరసాపురం నియోజకవర్గంలో గత పాలకులు18 వేల పింఛన్లు ఇచ్చే వారిని ఇప్పుడు 27 వేల మందికి పింఛన్లు అందజేస్తున్నా మని ఆయన అన్నారు. గడిచిన నాలుగున్నర ఏళ్లుగా నాలుగు విడతలుగా డ్వాక్రా మహిళలకు వడ్డీ భారం పడకుండా ప్రభుత్వమే బ్యాంకులకు వడ్డీ చెల్లిస్తుందని అన్నారు. చేయూత, అమ్మఒడి , విద్యా దీవెన, వసతి దీవెన, రైతు భరోసా కులవృత్తులు చేసుకునే వారికి ప్రభుత్వం చేయూతను అందిస్తుందని విద్య, వైద్యానికి పేదలు ఇబ్బందులు పడకూడదని వాటి ఖర్చును మొత్తం ప్రభుత్వం భరిస్తుందని ఆయన అన్నారు. ఈ ప్రాంతాన్ని అంతటిని ఎడ్యుకేషన్ అబ్బుగా తీర్చిదిద్దడం జరుగుతుందని ఆయన చెప్పారు. సచివాలయాల వ్యవస్థ ద్వారా ప్రజల వద్దకే పాలన తీసుకు1వచ్చి అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలను వాలంటరీల ద్వారా అందిస్తున్నామని ఆయన అన్నారు. గత ప్రభుత్వాల పాలన, తమ ప్రభుత్వ పాలనలోని వ్యత్యాసాన్ని ప్రజలు గమనించాలని ప్రసాదరాజు అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ బర్రె శ్రీ వెంకటరమణ, మున్సిపల్ కమిషనర్ డాక్టర్ కె. వెంకటేశ్వరరావు, కౌన్సిలర్లు బర్రె జయరాజు, కస్తూరి ఇందిరాదేవి, వైకెఎస్, సిర్రా కాంతమ్మ, జిల్లెల్ల దిలీప్, భూసారపు జయప్రకాష్, గోరు సత్తిబాబు, అద్దంకి ఏసు, సిరిగినీడి వెంకన్న, చింత విష్ణు, వంగలపూడి జకరయ్య, కోటిపల్లి దొరయ్య తదితరులు పాల్గొన్నారు.

## నేర నియంత్రణలో సిబ్బంది సమన్వయం ప్రధానం: ఏలూరు రేంజ్ డిఐజి



కాకినాడ ప్రజాపాలన ప్రతినిధి : నేర నియంత్రణ లో అధికారులు, సిబ్బంది సమన్వయం తో పనిచేయాలని ఏలూరు రేంజ్ డిఐజి అశోక్ కుమార్ పేర్కొన్నారు. ఏలూరు రేంజ్ పరిధిలో ఉన్న ఆరు జిల్లాల్లో పోలీసుల పనితీరు పట్ల ఎప్పటికప్పుడు పర్యవేక్షించి సత్వర చర్యలు తీసుకునేలా పోలీసు శాఖ సిబ్బందిని సమన్వయం చేసుకోవడం జరుగుతుందని వెల్లడించారు. బుధవారం వార్షిక తనిఖీల్లో భాగంగా కాకినాడ సబ్ డివిజనల్ పోలీస్ అధికారి కార్యాలయాన్ని పరిశీలించి పలు రికార్డులను తనిఖీ చేసారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఫిర్యాదు దారుల నుండి వచ్చిన ప్రతి ఫిర్యాదుపై తక్షణం స్పందించి ప్రజలకు సత్వర న్యాయం జరిగేలా పోలీస్ శాఖ కృషి చేస్తున్నట్లు తెలిపారు. ముఖ్యంగా నేరాల నియంత్రణలో భాగంగా గంజాయి క్రయవిక్రయాలు, తరలింపు వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించి గంజాయి వినియోగాన్ని అదుపు చేయడం జరిగిందన్నారు. గత సంవత్సరంతో పోలిస్తే 2022 వార్షిక సంవత్సరంలో 20 వేల 900 కేజీల గంజాయిని సీజ్ చేయడం జరిగిందన్నారు. ఈ ఆర్థిక సంవత్సరం 2023 కి సంబంధించి ఏలూరు రేంజ్ డీఐజీ పరిధిలో కేవలం 9వేల 500 కేజీల గంజాయిని సీజ్ చేసి 270 కేసులు నమోదు చేసి 1272 ముద్దాయిలను అరెస్టు చేయడం జరిగిందన్నారు. గంజాయి విక్రయాలకు సంబంధించి స్థానిక కార్యకలాపాలపై నిఘా పెంచడంతో మంచి ఫలితాలు సాధించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో జిల్లా ఎస్పీ సతీష్ కుమార్, డిఎస్పీ మురళీకృష్ణ రెడ్డి, పలువురు పోలీసు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.


## సుప్రీంకోర్టువ్యాఖ్యలను వక్రీకరిస్తున్న నీలి మీడియా

**టీడీపీ బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు, పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి**



పర్చూరు, నవంబర్ 29, ప్రజాపాలన : సుప్రీంకోర్టు వ్యాఖ్యలను నీలి మీడియా వక్రీకరిస్తుందని, టిడిపి అధినేత చంద్ర బాబు పబ్లిక్ మీ టింగ్స్‌లో పాల్గొనరాదని సుప్రీంకోర్టు చెప్పినట్లు, నీలి మీడియాలో అసత్య ప్రచారాలు చేస్తున్నారని, ఇది ఆ మీడియా సంస్థ దిగజారుడుతనానికి నిదర్శనమని, తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు, పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు విమర్శించారు. చంద్రబాబును రాజకీయ కార్యక్రమాలకు దూరంగా ఉంచాలన్న సీఐడివాదనను సుప్రీం కోర్టు తిరస్కరించిందన్నారు. బెయిల్ రద్దుపై వెంటనే విచారణ చేపట్టాలన్న సీఐడి వాదనను, సుప్రీంకోర్టు తిరస్కరించిందని, అయినా నీలి మీడియా ఆయా అంశాలను వక్రీకరించి ట్రోలింగ్ ఇచ్చిందన్నారు. చంద్రబాబు రాజకీయ కార్యకలాపాలు, ప్రజా కార్యక్రమాలపై సుప్రీంకోర్టు ఆంక్షలు విధించలేదని, సభలు, ర్యాలీలు జరుపు కోవచ్చని, సుప్రీం కోర్టు స్పష్టం చేసిందన్నారు.మంచి చేసి వుంటే జగన్ రెడ్డి ఎందుకు చంద్రబాబును ప్రజల్లోకి వెళ్లకుండా అడ్డుకునే ప్రయత్నాలుచేస్తున్నారు...? అబద్ధపు ప్రచారాలు నీలి మీడియాలో ఎందుకు చేస్తున్నారని ప్రశ్నించారు. చంద్రబాబు పబ్లిక్ మీటింగ్స్ లో పాల్గొనరాదని, సుప్రీంకోర్టు చెప్పి నట్టు నీలి మీడియాలో అబద్దపు ట్రోలింగ్స్ ఇవ్వడాన్ని ఆయన తప్పుపట్టారు. సుప్రీంకోర్టు ఆ విధంగా ఆంక్షలు పెట్టలేదనేది. నిజం, కేవలం స్కిల్ కేసుకు సంబంధించి, ఇరుపక్షాలు మాట్లాడవద్దని మాత్రమే సుప్రీంకోర్టు చెప్పింద న్నారు. చంద్రబాబును రాజకీయ కార్యకలాపాలకు, ప్రజా సమస్యలపై ఆయన పర్యటనలను అడ్డుకునేందుకు, సీఐడి ద్వారా అడ్డుకునే కుట్ర జగన్రెడ్డి చేస్తున్నారని మండిపడ్డారు. ప్రజాక్షేత్రంలో జగన్ కు గుణపాఠం తప్పదని హెచ్చరించారు.

# దశాబ్దాల కల.. నెరవేరిన వేళ..



చీరాల, నవంబర్ 29, ప్రజాపాలన : ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి సహకారంతో, వైసివి నియోజకవర్గ ఇంచార్జ్ కరణం వెంకటేష్ ప్రత్యేక శ్రద్ధతో, దశాబ్దాల కల., నెరవేరిన వేళ.., మున్సిపల్ పరిధిలోని 16 వ వార్డు కౌన్సిలర్, ప్రజలు హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి.16 వార్డు పరిధిలోని, ఎన్నో సంవత్సరాల నుండి పెండింగ్ లో ఉన్న, కొట్లబజార్ నుండి నల్ల గాంధీ బొమ్మకి వెళ్లే రోడ్డు నిర్మాణాన్ని, చీరాల నియోజకవర్గ అభివృద్ధిపనుల్లో భాగంగా, వైసిపి చీరాల నియోజకవర్గ ఇంచార్జి కరణం వెంకటేష్ బాబు ప్రత్యేక శ్రద్ధ తీసుకుని, చీరాల శాసన సభ్యులు కరణం బలరామకృష్ణమూర్తి సహకారంతో, రోడ్డు నిర్మాణ పనులు పూర్తి చేయించడం పట్ల,16వ వార్డు ప్రజలు హర్షం వ్యక్తం చేస్తు న్నారు. ఎమ్మెల్యే కరణం బలరామ కృష్ణమూర్తికి, కరణం వెంకటేష్ బాబుకి, 16 వ వార్డుకౌన్సిలర్ గుంటూరు ప్రభాకరరావు, ప్రజల తరుపున ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా 16 కౌన్సిలర్ గుంటూరు ప్రభాకరరావు మాట్లాడుతూ, తన కౌన్సిలర్ గా ఉన్నసమయంలో, దశాబ్దాలుగా పెండింగ్లో ఉన్న రోడ్డు సమస్య, పరిష్కారం కావటం ఆనందంగా ఉందన్నారు. చీరాల నియోజకవర్గ అభివృద్ధికి, ఎమ్మెల్యే కర ణం బలరామకృ ష్ణమూర్తి, వైసీపీఇన్చార్జ్ కరణం వెంకటేష్ లు చేస్తున్న కృషి ప్రశంసనీయమని, గతంలో ఏ ప్రజా ప్రతినిధి ఇంత శ్రద్ధ చూప లేదన్నారు. కేవలం ఎమ్మెల్యే, వైసీపీ ఇన్చార్జి లు,ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడం వలననే, రోడ్డు నిర్మాణం పూర్తయిందన్నారు. అటువంటి వారి నా యకత్వం లో, కౌన్సిలర్ గా ప్రజాసేవ చేసే అవకాశం లభించడం అదృష్టంగా భావిస్తున్నానని, చెప్పుకునేందుకు గర్వంగా ఉందని, కౌన్సిలర్ గుంటూరు ప్రభాకరరావు స్పష్టం చేశారు.

## ప్రజారంజకపాలన ముఖ్యమంత్రి జగనన్నతోనే సాధ్యం: చినగంజాం ఎంపీపీ కోమట్ల అంకమ్మ రెడ్డి



చీరాల, నవంబర్ 29, ప్రజాపాలన : ప్రజారంజకపాలన ముఖ్యమంత్రి జగనన్నతోనే సాధ్యమని, మళ్లీ ముఖ్యమంత్రిగా జగన్ వచ్చేది ఖాయమని, చీరాల ఎమ్మెల్యేగా వెంకటేష్ గెలిచేది తథ్యమని, 2024 ఎన్నికల తర్వాత ప్రతిపక్ష పార్టీ లన్నీ,పెట్టే బేడా సర్దుకుని పోవాల్సిందేనని, చిన గంజాం ఎంపీపీ కోమట్ల అంకమ్మ రెడ్డి అన్నారు.చీరాల మండలం చీరాలనగర్ (పాత చీరాల) సచివాలయం పరిధిలో జరిగిన, వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో భాగంగా, చీరాల వైసీపీ నేతలకు మద్దతుగా వారితో కలిసి, అంకమ్మ రెడ్డి కార్యక్రమంలో పాల్గొని, కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ అంకమ్మ రెడ్డి మాట్లాడుతూ, వైసిపి అగ్రనేత, మాజీ మంత్రి, ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి సహకారంతో, చీరాల ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి, వైసీపీ చీరాల ఇన్చార్జి కరణం వెంకటేష్ లు, చీరాల నియోజక వర్గాన్ని అభివృద్ధి చేస్తున్న తీరు ప్రశంసనీయం అన్నారు. ఇంటింటికీ తిరిగి మరలా జగనన్నే ఎందుకు కావాలి అనే కార్యక్రమం గురించి, వైసిపి నేతలు ప్రజలకు వివరించారు. తొలుత చీరాల వైసీపీ నేతలు, చినగంజాం మండలం ఎంపీపీ కోమట్ల అంకమ్మ రెడ్డికి, మర్యాద పూర్వకంగా ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో అర్బన్ ఫైనాన్స్ డైరెక్టర్ గవిని శ్రీనివాసరావు, చినగంజాం మండలం ఎంపీపీ కోమట్ల అంకమ్మ రెడ్డి, వైసిపి చీరాల మండల పార్టీ అధ్యక్షులు ఆసాది అంకాళ రెడ్డి, జేసీఎస్ మండల ఇంచార్జ్ బుర్ల సాంబశివరావు, జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షులు నల్లబోతుల రాజ్ కుమార్, పృధ్వీ ధనుంజయ, బక్కా చిన అద్దంకి రెడ్డి, గవిని నారాయణ, దివి జయరావు, గుంటూరు వెంకట సుబ్బారావు, షేక్ ఆజాద్, పర్వ తనేని శ్రీనివాసరావు, మారుబోయిన ప్రేమ్ చంద్ రెడ్డి, తేళ్ల రాంబాబు, తేళ్ల మార్క్, అందే సుబ్బారాయుడు, ముచ్చు దేవేంద్ర, బోయిన బాజీ రెడ్డి, కుంచాల రత్నారెడ్డి, వడ్లమూడి ఆదినారాయణ, పిట్టు బాలయ్య, బొల్లేపల్లి రాంబాబు, బక్కా శివనాగులరెడ్డి, దేవు అద్దంకి రెడ్డి, వేముల పల్లి నరేంద్ర, పులుగు నరసింహరెడ్డి, చప్పిడి రామచంద్రారావు, గుండపు రజనీకాంత్, సిహెచ్.రమణయ్య, వాలంటీర్లు, సచివాలయ కన్వీ నర్లు, గృహసారధులు తదితరులు పాల్గొన్నారు.

## పెద్దనాపల్లిలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం



ఏలేశ్వరం ప్రజాపాలన ప్రతినిధి :కాకినాడ జిల్లా ఏలేశ్వరం మండలం పెద్దనాపల్లి గ్రామంలో ఎమ్మెల్యే పర్వత శ్రీ పూర్ణ చంద్రప్రసాద్ ఆదేశాల మేరకు వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం సర్పంచ్ బుద్ధ సూర్యప్రకాశ్,ఎంపీటీసీ 1 బుద్ధ సత్యవతి ఈశ్వరరావు అధ్యక్షతన నిర్వహించగా మండల పార్టీ అధ్యక్షుడు అడపా పార్థసారధి హాజరై పార్టీ శ్రేణులతో కలిసి గ్రామంలో ఏర్పాటు చేసిన పార్టీ జెండాని ఆవిష్కరించి,గ్రామంలో ఇప్పటివరకు లబ్ది పొందిన సంక్షేమ పథకాల వివరాలని డిస్ప్లే బోర్డులో ప్రదర్శించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో అన్ని సామాజిక వర్గాల వారు ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్న,బడుగు బలహీన వర్గాల ప్రజల పిల్లల యొక్క భవిష్యత్తు బంగారు బాట వేయాలన్న,ప్రజలకు నిరంతరం వైద్యశాలలు అందుబాటులో ఉండాలన్న,అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అవినీతి రహితంగా అమలుపరచాలన్న,ప్రతి పేదవానికి ఇల్లు కావాలన్న,రాష్ట్రము సర్వతో ముఖా అభివృద్ధి చెందాలన్న, రాష్ట్రము సుభిక్షంగా ఉండాలన్న మరల ఖచ్చితంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మరలా ఈ రాష్ట్రానికి 2024లో జరగబోయే సార్వత్రిక ఎన్నికలలో అఖండ మెజార్టీతో ప్రజలు గెలిపించవలసిన అవసరం ఉందని ప్రసంగించారు.ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ చిక్కాల రాజ్యలక్ష్మి లక్ష్మణరావు,కో ఆప్షన్ మెంబెర్ పసల నాగేశ్వరరావు,ఏఏబి చైర్మన్ గొల్లపల్లి కాశీవిశ్వనాథ్,అధిక సంఖ్యలో వైసిపి నాయకులు,కార్యకర్తలు,అభిమానులు పాల్గొన్నారు.

జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన
సంపాదకీయం
గురువారం 30, నవంబరు 2023

# ఉత్తరాంధ్రలో ఉత్తుత్తి ప్రాజెక్టులే!

ఉత్తరాంధ్రలో రాష్ట్ర ప్రభుత్వం సాగునీటి రంగంలో అమలు చేస్తున్న పథకాల పురోగతి అంతా పాలకుల అతిశయోక్తుల్లో మాత్రమే కనపడుతున్నది. ఉత్తరాంధ్రలో (విశాఖను మినహా ఇస్తే) రాయలసీమ లాగా పేదరికం ఎక్కువ, వలసలూ ఎక్కువే. ఎక్కువ గ్రామీణ ప్రాంతాలుగా వుండి ఉపాధి కల్పన అంతంత మాత్రమే. మిగిలిన రెండు జిల్లాలతో పోల్చుకొంటే ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా పరిస్థితి మరీ దయనీయం. అయితే రాయలసీమకు భిన్నంగా వర్షపాతం ఎక్కువ, నదులూ ఎక్కువే. ఉన్న నదులపై ఆనకట్టలు, బ్యారేజీలు తప్ప వరద నీరు నిల్వ చేసుకొనే పది టీఎంసీల నీళ్లు నిల్వ చేయగల ఒక్క రిజర్వాయరు కూడా లేదు. ఉమ్మడి శ్రీకాకుళం జిల్లాలో టీడీపీ హయాంలో నిర్మించిన 19 టీఎంసీల నిల్వ సామర్థ్యం గల హీర మండలం జలాశయం నేడు దిక్కు లేకుండా పోయింది. టీడీపీ హయాంలో జరిగిన పురోగతి తప్ప ఈ నాలుగేళ్ల కాలంలో వైసీపీ ప్రభుత్వం ఒక్క కొత్త ప్రాజెక్టు పూర్తి చేసింది లేదు. ఎకరా భూమికి అదనంగా నీళ్లు ఇవ్వలేదు. పైగా ఆ మధ్య రాష్ట్ర ఇంజనీరింగ్ చీఫ్ ఉత్తరాంధ్రలో సాగునీటికి రాష్ట్ర ప్రభుత్వం ఎక్కువగా నిధులు వ్యయం చేయలేదని నిజం అంగీకరించడం కొసమెరుపు. తాజా పరిణామం ఏమిటంటే 51 శాసనసభ స్థానాలుంటే 49మంది వైసీపీ ఎమ్మెల్యేలను 2019 ఎన్నికల్లో గెలిపించిన రాయలసీమను ఉద్ధరించే కార్యక్రమం పూర్తయినందున రాష్ట్రంలో ఇక మిగిలిన మెట్ట ప్రాంతం ఉత్తరాంధ్రను ఉభయ గోదావరి జిల్లాల్లాగా అభివృద్ధి చేసేందుకు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కంకణం కట్టుకున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటనలు చేసింది. ఇందుకు అనుగుణంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి విశాఖకు మారనున్నట్లు చెబుతున్నారు. నాలుగన్నరేళ్ల కాలంలో జరగని అభివృద్ధిని ఆరు నెలల్లో పూర్తి చేస్తామని డాంబికాలకు పోతున్నారు. ముందుగా విశాఖ ఉద్ధరణ గురించి చూద్దాం. రుషి కొండను బోడి గుండు చేసి కొన్ని వందల కోట్ల రూపాయల వ్యయంతో భవంతులు నిర్మించి ఇదే అభివృద్ధి అని నమ్మమంటున్నారు. తీరం వెంబడి ఉన్న పోర్టులన్నీ అదానీకి అప్పజెప్పి ఇదే పురోగతి అని ఒప్పుకోమంటున్నారు. 43 మంది బలిదానాలతో నిర్మింపబడిన విశాఖ ఉక్కు కర్మాగారాన్ని ప్రైవేటు పరం చేస్తుంటే కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నోరు విప్పకుండా పైగా నిత్యం వేలాది మంది కార్మికులను బజారుకెక్కేట్టు చేసి దీనినే విశాఖపట్నం అభివృద్ధి అని చెవుల్లో పూలు పెట్టి విశ్వసించమంటున్నారు. తీరా అసలు పరిస్థితి చూస్తే ఉమ్మడి విశాఖపట్నం జిల్లాలో గ్రామీణ ప్రాంతాల్లో పది లక్షల ఎకరాలు సాగు భూమి వుంటే 4.9 లక్షల ఎకరాలకు మాత్రమే సాగునీరు అందుతున్నది. వైసీపీ నాలుగేళ్ల కాలంలో ఒక్క ఎకరాకు అదనంగా జిల్లాలో సాగునీరు ఇవ్వలేదు. సాక్షాత్తు తన తండ్రి వైయస్ రాజశేఖర రెడ్డి శ్రీకారం చుట్టిన ఉత్తరాంధ్ర సుజల స్రవంతి పూర్తి చేసి వుంటే ఒక్క ఉమ్మడి విశాఖపట్నం జిల్లాలోనే 3.21లక్షల ఎకరాలకు అదనంగా సాగునీరు అందేది. ఉమ్మడి విజయనగరం జిల్లాలో 3.94 లక్షల ఎకరాలకు సాగునీరు లభించేది. తుదకు సాగునీరు అటుంచి ఉత్తరాంధ్ర మూడు జిల్లాల్లో దాదాపు ఎనిమిది లక్షల మందికి ఈ పథకం తాగునీరు అందించుతుంది. ఈ పథకం తొలి అంచనా వ్యయం రూ.7124.10కోట్లయితే ప్రస్తుతం రూ.18వేల కోట్లకు చేరిందంటున్నారు. ఉత్తరాంధ్రను ఉద్ధరించుతామని డాంబికాలకు పోతున్న వైసీపీ ప్రభుత్వం ఈ నాలుగున్నర ఏళ్లలో కేవలం అయిదు కోట్లు కూడా సుజల స్రవంతిపై వ్యయం చేయలేదు. ఈ నిధుల్లో సింహభాగం పాత బిల్లులు, సిబ్బంది జీతభత్యాలకు సరిపోయింది. దేశ పటంలోనే గాక ప్రపంచ పటంలో అత్యుత్తమ నగరంగా తీర్చిదిద్దదలచిన విశాఖ తాగునీటికి పోలవరం నుంచి కేటాయించిన 23.99 టీయంసీల నీళ్లతో పాటు ఉత్తరాంధ్ర సుజల స్రవంతి అయితే గియితే పూర్తి అయినా ఈ పథకానికి కేటాయించిన 63.20 టీయంసీల నీళ్లు ఎక్కడ నుండి తెస్తారు? ఈ రెండింటికీ నీళ్లు సరఫరా కావాలంటే పోలవరం ప్రాజెక్టు 45.72 మీటర్లు ఎత్తుకు నిర్మాణం జరిగితే తప్ప వీలు కాదు. పోలవరం ఎడమ కాలువ సిల్ లెవల్ 40.54 మీటర్లు. 41.15 మీటర్ల వరకు పోలవరం ప్రాజెక్టు నిర్మాణం జరిగితే (ఇదీ ఊహా చిత్రమే) ఉత్తరాంధ్ర మొత్తం కథ కంచికి చేరుతుంది. తాజాగా పోలవరం ప్రాజెక్టు గురించి పిడుగులాంటి వార్త వెలువడింది. 41.15 మీటర్ల వరకు మాత్రమే నీళ్లు నిల్వ చేసే విధంగా నిధులు ఇచ్చేందుకు కేంద్రం సిద్ధమౌతోందంటున్నారు. ఇదే జరిగితే పోలవరం పూర్తి స్థాయిలో ఎప్పుడు నిర్మాణం జరుగుతుందో ఎవరూ చెప్పలేరు. ఫలితంగా ఉత్తరాంధ్ర సుజల స్రవంతితో పాటు విశాఖకు తాగునీటి సరఫరా పథకాల గురించి మరచిపోవలసిదే. ఇదీ పరిపాలన రాజధాని కాబోయే విశాఖ జిల్లా వ్యధాభరిత కథనం. రాయలసీమలో సగటు వర్షపాతం 500 మిల్లీమీటర్లతే ఉత్తరాంధ్రలో బాగా వెనుకబడిన ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా సగటు వర్షపాతం 1400 మిల్లీమీటర్లుగా వుంది. రాయలసీమ కన్నా ఇప్పటికీ ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా బాగా వెనుకబడి వుంది. ఈ జిల్లాలో వంశధార నాగావళి ముఖ్యమైన నదులు. ఇవి రెండు అనుసంధానం చేస్తే శ్రీకాకుళం ఉమ్మడి జిల్లాలో 50 వేల ఎకరాలకు అదనంగా సాగునీరు అందుతుంది. ప్రభుత్వ గణాంకాల మేరకు ఒక్క వంశధార నుండే ఏటా 50 నుండి వంద టీయంసీల నీరు సముద్రం పాలౌతోంది. ఈ జిల్లాలో 25 శాతం నీరు మాత్రమే ఉపయోగించుకొంటుండగా 75 శాతం నీళ్లు సముద్రం పాలౌతున్నాయి. నీరు నిల్వ చేసుకునే జలాశయాలుంటే వంద టీయంసీల నీరు నిల్వ చేసుకోవచ్చు. ఇంకా జిల్లాలో మహేంద్ర తనయ (వంశధార ఉపనది), సువర్ణముఖి, వేగవతి, గోముఖి, చంపావతి, బాహుదా, కుంభికోట గెడ్డ దాదాపు పది నదులు వున్నాయి. 1962లో రాష్ట్రాల మధ్య జరిగిన ఒప్పందం మేరకు గొట్టా బ్యారేజీ నుండి ఒడిషా ఆంధ్రప్రదేశ్ చెరిసగం నీరు వాడుకోవలసి ఉంది. వంశధార ట్రిబ్యునల్ కూడా 115 టీయంసీల నీరు గొట్టా బ్యారేజీ వద్ద లభ్యమౌతుందని నిర్ధారించింది. ప్రభుత్వ గణాంకాల మేరకే పాతిక టీయంసీల నీరు కూడా ప్రస్తుతం వినియోగంలో లేదు. వంశధార నాగావళి నదుల అనుసంధానం చేస్తే సముద్రం పాలౌతున్న పది టీయంసీల నీళ్లను బీడువాడుతున్న 50వేల ఎకరాలకు సాగునీరు అందించవచ్చని టీడీపీ హయాంలో ఇందుకు చెంది వంశధార నాగావళి అనుసంధానం పనులు దాదాపు 60శాతం పూర్తయ్యాయి. జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి పదవి చేపట్టిన మొదట్లో వంశధార నాగావళి నదులు అనుసంధానం వెంటనే పూర్తి చేస్తామని హామీల వర్షం కురిపించారు. కాని ఎక్కడేసిన గొంగళి అక్కడే అన్నట్లుంది.

**సామాజిక దృక్పథంతో మీరు రాసే రచనలు**
editor. prajapalana@gmail.com
**మెయిల్ కు పంపించినచో ప్రజా పాలన**
**దినపత్రికలో ప్రచురించబడును**


# ఫాసిజంకు వ్యతిరేకంగా పౌర సమాజం పిలుపు ఫలవంతమవుతుందా?

ప్రచారం ముగిసింది రేపు తెలంగాణలో ఎన్నికలు, ప్రజలు ఆలోచించి ఓటు వేయాల్సిన అవసరం, స్పష్టత కలిగి ఓటు వేయాలి, విజ్ఞత కలిగి ఓటు వేయాలి. తెలంగాణలో ఇండియా కూటమి దెబ్బతీసేందుకు బీజేపీ, బిఆర్ఎస్ కుట్రలు, కుతంత్రాలు పన్నుతున్నాయి. తమకు అనుకూలంగా మలుచుకునేందుకు భారీ పన్నాగం వ్యూహ రచనలు చేస్తున్నారు. ఆగస్టు నెల వరకు తిరుగులేని పార్టీగా ఉన్న బిఆర్ఎస్ చివరి మూడు నెలల్లో పూర్తిగా వెనుకబడి పోయింది. అంచనాలకు మించి కాంగ్రెస్ గ్రాఫ్ గత నెల నుండి పెరిగింది. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ దూకుడిని నిలువరించడానికి బీజేపీ, బిఆర్ఎస్ పార్టీలు విఫలమైనాయి. 2023 మధ్యకాలం వరకు దూకుడుగా దూసుకుపోతున్న భారతీయ జనతా పార్టీ గత రెండు నెలల్లో అకస్మాత్తుగా నెమ్మదించింది మరియు ఇప్పుడు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ పార్టీకి మూడవ స్థానానికి చేరుకోవడంతో పూర్తి అసంతృప్తి చెందిందని చర్చ జరుగుతోంది. పదం. దేశానికి పెను ప్రమాదంగా, రాష్ట్రానికి చీడగా ఉన్న బిజెపి ని, బిఆర్ఎస్ ని ఓడించాలని వామపక్ష, బహుజన, అభ్యుదయ సంఘాలు ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించాలని తెలంగాణలోని చాల ప్రాంతాలలో ప్రచారం చేశారు. మోడీ ప్రభుత్వం 9 ఏళ్ల పాలనలో రైతాంగ సంక్షోభం పెరిగి ప్రతి 20 నిమిషాలకు ఒక రైతు దేశంలో ఆత్మహత్య చేసుకుంటున్నారన్నారు. కార్పొరేట్ మోడీ స్నేహితులకు లాభం చేకూర్చేందుకు కార్మికుల హక్కుల అన్నింటిని తొలగిస్తూ బానిసలుగా మార్చేందుకు 44 కార్మిక చట్టాలు రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్లు తీసుకొచ్చారు. రైతులు సంక్షోభం నుంచి బయటపడేందుకు రైతుల పంటలకు గిట్టుబాటు ధర చట్టం చేయాలి, ఏ రంగంలో పనిచేసే కార్మికులకైనా కనీస వేతనం 26000 తగ్గకుండా నిర్ణయించి చెల్లించాలి. రాష్ట్రంలో 27 శాతం వ్యవసాయ భూమిలో కౌలు రైతులు పనిచేస్తున్నారని, కేసీఆర్ ప్రభుత్వం కనీసం గుర్తింపు కార్డులు కూడా మంజూరు చేయలేదు బ్యాంకు రుణాలు అందక కౌలు రైతులు దళారీల చేతిలో బందీలుగా మారి అప్పులపాలై ఆత్మహత్య చేసుకుంటున్నారు. క్షేత్రస్థాయిలో పంటలు పండించేందుకు కష్టపడే రైతాంగానికి, కౌలు రైతులకు బేషరతుగా రుణాలు అందించాలి, పండించిన పంటలను ప్రభుత్వం పూర్తిస్థాయిలో కొనుగోలు చేయాలి. పరిశ్రమల్లో ప్రమాదాల నివారణకు తక్షణ చర్యలు చేపట్టి కార్మికుల ప్రాణాలు కాపాడాలి, అన్ని పరిశ్రమల్లో పీఎఫ్ ఈఎస్ఐ కార్మిక చట్టాలను అమలు చేయాలని అమలు చేయని యాజమాన్యాలపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి. దేశంలో యుక్త వయసు ఉన్న యువకులలో నిరుద్యోగం 38 శాతానికి పెరిగిపోయింది, తక్షణం ప్రభుత్వ రంగ సంస్థలలో ఖాళీగా ఉన్న 18 లక్షల పోస్టులను నిరుద్యోగులతో భర్తీ చేయాలి. కాంగ్రెస్ దూకుడును నిలువరించడానికి కేంద్ర నాయకత్వం మరింత కృషి చేస్తోందనే సంకేతాలు కనిపిస్తున్నాయి. కాంగ్రెస్ అభ్యర్థి జి. వివేక్ ఇటీవలి వరకు బిజెపిలో ఉన్నారు ఎన్నికల ప్రచారం మధ్యలో నవంబర్ 1 న కాంగ్రెస్‌లోకి మారారు. వివేక్ గత నెలలో బిజెపి విడిచిపెట్టే వరకు బీజేపీ ఎన్నికల మేనిఫెస్టో కమిటీ అధిపతిగా ఉన్నారు. బహుశా చాలా మంది మాదిరిగానే అతను కూడా కాంగ్రెస్‌కు అనుకూల వాతావరణం పెరగడం చూశాడు. వివేక్ హైదరాబాద్ నుండి విభిన్న పారిశ్రామిక సామ్రాజ్యాన్ని నడుపుతున్న కుటుంబం నుంచి వచ్చారు అతని ఆర్థిక మద్దతుతో బిజెపి లాభపడింది. అయితే, ఆయన కాంగ్రెస్‌లో చేరిన కొద్ది వారాల్లోనే ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ యాక్టివేట్ అయింది గత వారం ఆయన కుటుంబ వ్యాపారాలపై గురి పెట్టారు. మంచి వనరులు ఉన్న రాజకీయ పార్టీలు ఓటర్లను నగదుతో ఆకర్షిస్తున్నాయని ప్రచారం జరుగుతున్న చివరి వారంలో కాంగ్రెస్ ఆర్థిక పరిస్థితి ఉక్కిరిబిక్కిరి చేయడానికి ఇది స్పష్టమైన ప్రయత్నంగా పరిగణించబడుతుంది. కాంగ్రెస్ డబ్బు సంచులను లక్ష్యంగా చేసుకోవడం బీఆర్ఎస్‌కు స్పష్టమైన ప్రయోజనం చేకూర్చినట్లుగా కనిపిస్తుంది అని ప్రజలు భావిస్తున్నారు. కాంగ్రెస్‌కు విస్తృతంగా లభించిన మద్దతు ఇతర పార్టీలను, ముఖ్యంగా బీజేపీని ఉలిక్కిపడేలా చేసింది. కాంగ్రెస్ చాలా బాగా రాణించి, సగం మార్కుకు చేరువైతే జాతీయ స్థాయిలో దాని ప్రభావం ఉండవచ్చని సీనియర్ బిజెపి నాయకులు అంగీకరించారు. కాంగ్రెస్ జోరును ఎలాగైనా ఆపడం బీజేపీ శతవిధాలా ప్రయత్నిస్తున్నారు. తెలంగాణలోని గ్రామీణ ప్రాంతాల్లో కాంగ్రెన్‌కు అనుకూలంగా సెంటిమెంట్ ప్రస్ఫుటంగా ఉంది, గ్రామీణ ప్రాంతాలలో బిఆర్ఎస్ ప్రభుత్వ సంక్షేమ పథకాల నుండి లబ్ధి పొందుతున్నామని ఒప్పుకున్నప్పటికీ కాంగ్రెస్‌కు అవకాశం ఇవ్వాలని పెద్ద సంఖ్యలో ప్రజలు బహిరంగంగా చర్చించుకుంటున్నారు. చంద్రశేఖర్ రావు. బీజేపీ కేంద్ర నాయకత్వం బహుశా ఈ సెంటిమెంట్‌ను ముందుగానే పసిగట్టి ఉండవచ్చు. ఎన్నికలకు కొద్ది నెలల ముందు కేంద్ర నాయకత్వం బండి సంజయ్ స్థానంలో కిషన్ రెడ్డిని ఎంపిక చేయడంతో రాష్ట్ర పార్టీ కార్యకర్తలు అయోమయంలో పడ్డారని గత సంవత్సరం బీజేపీలో చేరిన నాయకులు వాపోతున్నారు. కేసీఆర్ కుటుంబానికి సంబంధించిన అవినీతి కేసుల చుట్టూ స్థానిక బిజెపి నాయకత్వం పెద్ద ఎత్తున ప్రచారం చేయాలని భావించింది, అయితే బిజెపి కేంద్ర నాయకత్వం నుంచి దీనికి స్పందన లభించ లేదు. ఢిల్లీ లిక్కర్ ఎక్సైజ్ కేసులో కేసీఆర్ కుమార్తె కవితను ఈడీ అరెస్ట్ చేయాలని స్థానిక బీజేపీ నాయకత్వం కోరింది, కానీ కేంద్రం కూడా ఒప్పుకోలేదు. ఇదంతా బీజేపీ క్యాడర్‌లో తీవ్ర గందరగోళాన్ని సృష్టించింది. కాంగ్రెస్ ను మరింత ఇరకాటంలో పెట్టడానికి నేషనల్ హెరాల్డ్ కేసులో దాదాపు 750 కోట్లు ఆస్తులను జప్తు చేసింది. రైతులు, మహిళలు, పేదలకు పెద్దఎత్తున సంక్షేమం అందించిన నేపథ్యంలో తమ పార్టీ మూడోసారి అధికారంలోకి వస్తుందని కేటీఆర్ విశ్వాసం వ్యక్తం చేసినా వాస్తవానికి నిరుద్యోగం, మౌలిక సదుపాయాల కల్పన, పట్టణాభివృద్ధిలో పూర్తిగా విఫలమైంది. డబుల్ బెడ్ రూమ్లు, బోధనలేని బోధనాసుపత్రులు, అవినీతి, కట్టిన ఒకే ఒక్క ప్రాజెక్టు నిరుపయోగం కావడం, డ్యామ్ నిర్వాసితులకు ఇంతవరకు న్యాయం చేయకపోవడంతో తీవ్ర అసంతృప్తితో ప్రజలు ఉన్నారు. ధనిక రాష్ట్రము నేడు పేద రాష్ట్రంగా రూపాంతరం చెందింది. లోక్‌సభ ఎన్నికలలో తమ మద్దతును పొందేందుకు వీలుగా ప్రాంతీయ పార్టీలతో కొంత స్థాయి అవగాహన ఏర్పరుచుకోవాలని దక్షిణ భారతదేశంలో చాలా ప్రాంతాలలో బిజెపి వ్యూహంగా రానున్న ఆరు నెలలుగా కనిపిస్తుంది. వాస్తవానికి, ఇది యొక్క సృజనాత్మక దుర్వినియోగం దక్షిణ భారతదేశంలో ప్రాంతీయ పార్టీలతో అటువంటి అవగాహనను పెంపొందించడంలో చాలా భాగం. తెలంగాణలో కాంగ్రెస్ ను ఉక్కిరిబిక్కిరి చేయడానికి బిఆర్ఎస్‌ను ఎనేబుల్ చేయడానికి బిజెపి చివరి నిమిషంలో ఎందుకు ప్రయత్నం చేస్తుందో కూడా ప్రజలు గమనిస్తున్నారు. 70 సీట్ల మార్కును చేరుకోవడానికి కాంగ్రెస్‌కు సులభమని వ్యూహకర్తలు అంటున్నారు. రాజకీయ కార్యకర్త మరియు మాజీ పిసెఫాలజిస్ట్ యోగేంద్ర యాదవ్ మాట్లాడుతూ కాంగ్రెస్‌కు అనుకూలంగా కేవలం అల మాత్రమే కాదు, తుఫాను కూడా రాబోతున్నది. ఈ సంవత్సరం మొదట్లో కర్ణాటక ఎన్నికల్లో బీజేపీ అంచనాలకు వ్యతిరేకంగా పౌర సమాజ సంస్థలను ఏకం చేసి ఎద్దెల కర్ణాటక ఏర్పాటు చేసి కాంగ్రెస్‌కు పెద్ద ఆధిక్యాన్ని అందించారు. కర్ణాటకలో ఆధిక్యంలోకి రావడానికి సరైనదని నిరూపించబడ్డాడు. తెలంగాణలో మరోసారి రుజువైతే కేంద్ర బీజేపీ లెక్కలు చాలా వరకు బెడిసి కొట్టవచ్చు.

**డా. యం. సురేష్ బాబు,**
**అధ్యక్షులు, ప్రజాసైన్స్ వేదిక.**

# పర్యావరణ స్పృహ లేకపోతే మనుగడే ప్రమాదం

ప్రపంచం కోలుకోలేని సంక్షోభపు ఊబిలోకి క్రమంగా కూరుకుపోతోంది. పర్యావరణ విధ్వంసం వల్ల ఆర్థిక సమస్యలు, కరవు, యుద్ధాలు, దేశాంతర ఖండాంతర వలస సమస్యలు, ఆకలి మారణహోమం, రష్యా-ఉక్రెయిన్, ఇజ్రాయిల్-పాలస్తీనా యుద్ధాలు, ప్రపంచవ్యాప్తంగా ఫాసిజం, ఫాసిస్టు ధోరణలతో కూడిన నియంతృత్వ రాజకీయ పరిణామాలు పెచ్చరిల్లిపోవడం వంటి సార్వత్రిక సంక్షోభాలతో ప్రపంచం అతలాకుతలమవుతున్నది. ఈ నేపథ్యంలో వాతావరణ మార్పుపై సభ్య దేశాల మహాసభ (కాప్ కాన్ఫరెన్స్ ఆఫ్ పార్టీస్) ఈ ఏడాది నవంబర్ 30 నుంచి డిసెంబర్ 12 దాకా దుబాయ్‌లో జరగనున్నది. ఐక్యరాజ్యసమితి ఫ్రేమ్?వర్క్ ఒప్పందం కోసం ఈ సమావేశం (కాప్-28) జరుగుతున్నది. సామాజికార్థిక-పర్యావరణ సంక్షోభంలో కూరుకుపోయిన ప్రపంచాన్ని పరిరక్షించేందుకు వాతావరణ మార్పును కర్తగా చేసి ప్రతి ఏడూ ఐక్యరాజ్యసమితి ఆధ్వర్యంలో పరిష్కారాలు వెతుకుతున్న తంతు ఇది. వాతావారణ మార్పును నివారించడంలో ఈ తంతు వల్ల ఒరిగిందేమీ లేదన్న పచ్చి నిజాన్ని గత కొంతకాలంగా పరంపరగా వెలువడుతున్న నివేదికలు, అధ్యయనాలు తెలియజేస్తున్నాయి. ధనిక దేశాల స్వార్థపూరిత కుట్రలు, పేద దేశాల నిస్సహాయత, కొత్త సామ్రాజ్యవాద దేశమైన చైనా తదితర వర్ధమాన దేశాల పాలకవర్గాల వికలబుద్ధి కారణంగా కాప్ సదస్సు లక్ష్యాలు కుదేలవుతున్నాయి. అయినప్పటికీ, అంతర్జాతీయ సమాజంలో పర్యావరణ పరిష్కారాల తక్షణ అవసరంపై అవగాహన పెరిగేందుకు ఈ సమావేశాలు దోహదం చేశాయి. పర్యవసానంగా ఆయా దేశాల్లో పర్యావరణ పరిరక్షణ కోసం




స్థానిక, అంతర్జాతీయ పాలకుల విధానాలకు వ్యతిరేకంగా అనేక ఉద్యమాలు తలెత్తాయి. పాడిందే పాటలా యూఎన్ తాజా నివేదిక సైతం హరిత వాయువుల వెలువరింపుల (జీహెచ్‌జీ) పర్యవసానాల గురించిన హెచ్చరికలను ఎవరూ పట్టించుకోవటం లేదని, ఆ వెలువరింపులపై విధించిన నిషేధాలను ప్రపంచం విస్మరించిందని ఆక్షేపించింది. అందువల్ల వాతావరణ మార్పు మరింత దిగజారిందని ఆ నివేదిక వెల్లడించింది. శీతోష్ణ స్థితి పారిశ్రామికీకరణకు ముందు స్థాయి కన్నా 2 డిగ్రీలు, సాధ్యమైతే 1.5 డిగ్రీలకు మించి పెరగకూడదని 2015 పారిస్ ఒప్పందంలో ఆయా దేశాలు ఇచ్చిన హామీలు, వాగ్దానాలన్నీ వీగిపోయాయని నివేదిక తేల్చిచెప్పింది. 1.5 డిగ్రీల కంటే పెరిగినట్లయితే భూగోళంలో పునరుద్ధరణకు వీలుకాని ఆకస్మిక వాతావరణ మార్పుల కారణంగా మానవ నివాసయోగ్యంకాని పరిస్థితులు నెలకొంటాయని అనేక నివేదికలు హెచ్చరిస్తున్నాయి. పాకిస్థాన్, చైనాలలో విపత్కర వరద బీభత్సాలుబీ అమెరికా, యూరప్‌లలో ఎన్నడూ లేనంత వడగాల్పులుబీ ఆఫ్రికాలో అత్యంత దారుణమైన కరువు పరిస్థితులుబీ ధ్రువాల వద్ద రికార్డు స్థాయిలో మంచు కరగడంబీ భారత్‌లో సగటు వేసవి ఉష్ణోగ్రతలు విపరీతంగా పెరగడం వల్ల మలేరియా, డెంగ్యూ, సముద్ర తీరాల్లో గ్యాస్ట్రో ఎంటరైటిస్, పుండ్లు, కలరా, జింకావైరస్, టీబీ వంటి వ్యాధులు పెరగడం వంటి వైపరీత్యాలు పెరుగుతున్నాయి. వాతావరణ మార్పుల కారణంగా వ్యవసాయ దిగుబడులు తీవ్రంగా తగ్గటమేగాక, జీవజాలపు మెటాబాలిజం (జీవప్రక్రియ) బాగా దెబ్బతిని జీవుల అంతర్ధానం వేగవంతమయింది. ప్రజారోగ్యం, ఆరోగ్య రక్షణ వ్యవస్థలు వాతావరణ మార్పుల కారణంగా కుదేలయ్యాయని 'కౌంట్‌డౌన్ ఆన్ హెల్త్ అండ్ క్లైమేట్ చేంజ్' అనే లాన్సెట్ 8వ వార్షిక నివేదిక పేర్కొన్నది. పారిస్ ఒప్పందాన్ని కాలదన్ని పర్యావరణ మార్పుకు ప్రధాన కారణాలైన శిలాజ ఇంధనాల వినియోగాన్ని అభివృద్ధి చెందిన దేశాలు కట్టడి చేయకపోవడం వల్లనే ఇలా జరిగిందని, అది మరింత తీవ్ర పరిణామాలకు దారితీయగలదని లాన్సెట్ నివేదిక హెచ్చరించింది. భూ తాపం కారణంగా మహాసముద్రాలు వేడెక్కి, ప్రపంచ శీతోష్ణస్థితులను క్రమబద్ధం చేసే థర్మోహాలైన్ సర్క్యులేషన్ (టీహెచ్‌సీ)/ అట్లాంటిక్ మెరిడియనల్ ఓవర్‌టర్నింగ్ సర్క్యులేషన్ (ఏఎమ్ఓసీ) ప్రసరణం స్తంభించిపోయే పరిస్థితులు ఏర్పడడంతో తీవ్ర వాతావరణ పరిస్థితులు తలెత్తుతున్నాయి. పర్యవసానంగా రుతువుల్లో మార్పులు చోటుచేసుకోవడంతో వ్యవసాయం దెబ్బతిని, జీవజాలం అంతరించే ముప్పు ఏర్పడింది. 2022 కాప్ తర్వాత వాతావరణ మార్పు వ్యతిరేక పోరాటంలో భాగంగా 'ద్రవ్యోల్బణ తగ్గింపు చట్టం' ద్వారా 369 బిలియన్ డాలర్ల నిధులను శుభ్రమైన శక్తి, మౌలిక సదుపాయాలు, వాతావరణ స్థితిస్థాపక కార్యక్రమానికి కేటాయించారు, ఆస్ట్రేలియా, బ్రెజిల్‌లో అనుకూల వాతావరణ మార్పు కార్యక్రమాలను చేపట్టే లక్ష్యాలున్న ప్రభుత్వాలు ఏర్పడ్డాయి. గత ఏడాది ఈజిప్ట్‌లో జరిగిన కాప్ 27 సదస్సులో 'నష్ట పరిహార నిధి' ఏర్పాటుకు ఒప్పందం జరిగింది. పారిశ్రామిక ధనిక దేశాల ఉద్గారాల వల్ల ఏర్పడ్డ విధ్వంసకర వాతావరణ మార్పు నష్టాన్ని పూడ్చడంలో భాగంగా వెనుకబడిన వ్యవసాయక దేశాలకు హరిత సాంకేతిక పరిజ్ఞానం, నిధులను అందజేయాలని ప్రతిపాదించారు.

# వైసీపీ పాలనలో మత్స్యకారులకు మొండిచెయ్యి





నరసాపురం, నవంబర్ 29 (ప్రజాపాలన ప్రతినిధి) : వైసీపీ ప్రభుత్వ పాలనలో మత్స్యకారులకు ఒరిగిందేమీ లేదని విశాఖ ఫిషింగ్ హార్బరులో జరిగిన అగ్నిప్రమాదంలో బోట్లు కోల్పోయిన మత్స్యకారులకు ప్రభుత్వం అందించిన 80 శాతం ఎక్స్ గ్రేషియా ప్రభుత్వ ఖజానా నుంచి, మత్స్య కారుల సంక్షేమనిధి నుంచి ఇచ్చిందే తప్ప జగన్ సొంత సొమ్ము కాదని జనసేన పార్టీకి చెందిన పలువురు మత్స్య కార నాయకులు విమర్శించారు. స్థానిక నియోజకవర్గ జనసేన పార్టీ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన విలేకర్ల సమావేశంలో జనసేన పార్టీ రాష్ట్ర మత్స్యకార వికాస విభాగ సభ్యురాలు తిరుమాని సీతామహాలక్ష్మి, జిల్లా ప్రధాన కార్యదర్శి వాతాడి కనకరాజు, జనసేన నేత మైల వసంతరావులలు మాట్లాడుతూ విశాఖ ఫిషింగ్ హార్బరులో జరిగిన అగ్ని ప్రమాదంలో బోట్లు కోల్పోయిన మత్స్యకారులకు జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ 50 వేల రూపాయల ఆర్థిక సహాయం అందించి వారికి అండగా నిలిచారని దీనిని వ్యతిరేకిస్తూ నరసాపురం నియోజకవర్గ వైసీపీ నేతలు కొందరు మత్స్యకార సామాజిక ముసుగులో ప్రెస్ మీట్ నిర్వహించి జనసేన పార్టీ మత్స్యకార నేతలు, పార్టీ శ్రేణులపై చేసిన విమర్శలను ఖండిస్తున్నామని వారు మండిపడ్డారు. వైసీపీ ప్రభుత్వంలో మత్స్యకారులకు పదవులు ఇవ్వడం తప్ప ఏవిధమైన న్యాయం జరగలేదని జగన్ ప్రభుత్వంలో దోచుకోవడం దాచుకోవడం తప్ప మత్స్యకారుల సమస్యలు తీర్చిందేమీ లేదని వారు విమర్శించారు. ప్రభుత్వంలో పదవులు తీసుకున్న నాయకులు ప్రెస్ మీట్లు పెట్టి హడావిడి చెయ్యడం తప్ప తమ సామాజికవర్గానికి రావలసిన నిధులు, జరగాల్సిన న్యాయం గురించి మాట్లాడే వాళ్ళు ఒక్కరు కూడా లేరని ప్రెస్ మీట్లు పెట్టి ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే సహించేది లేదని ఈ సందర్భంగా వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు కొల్లాటి ఏసురత్నం, తిరుమాని బాలకృష్ణ, వాతాడి రమేష్, పలువురు జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, జనసైనికులు, వీర మహిళలు పాల్గొన్నారు.

# శ్రీకృష్ణదేవరాయ నగర్ సచివాలయ పరిధిలో 36కోట్లతో ప్రజలకు లబ్ధి.



బద్వేల్ ప్రజా పాలన ప్రతినిధి: పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు అందించిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి దక్కుతుందని బద్వేల్ ఎమ్మెల్యే డాక్టర్ సుధా పేర్కొన్నారు... బుధవారం కడప జిల్లా బద్వేల్ మున్సిపాలిటీ పరిధిలోని శ్రీకృష్ణదేవరాయ నగర్ సచివాలయంలో ఏపీకి జగన్ ఎందుకు కావాలి మున్సిపల్ అధ్యక్షుడు సుందర్ రాంరెడ్డి, మున్సిపల్ కమిషనర్ వెంకట కృష్ణారెడ్డి, జిల్లా కార్యదర్శి యద్దారెడ్డి, వార్డు కౌన్సిలర్ దుద్దుకూరి సత్యనారాయణ, వార్డ్ కౌన్సిలర్ నిమ్మకాయల మణి, వార్డు ఇన్చార్జ్ గురువి రెడ్డి, శివారెడ్డి, బుజ్జి వారి ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే డాక్టర్ దాసరి సుధా, మున్సిపల్ చైర్మన్ రాజగోపాల్ రెడ్డి విచ్చేసి అనంతరం సచివాలయ ఆవరణలో జండా ఎగరవేశారు.. అనంతరం ఆ సచివాలయ పరిధిలో వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల జాబితాను విడుదల చేశారు... ఆ జాబితాలో ఇప్పటి వరకు వైసీపీ ప్రభుత్వ పాలనలో ఆ సచివాలయ పరిధిలో ఎంత మొత్తం నిధులు మంజూరయ్యాయి, ఏ ఏ సంక్షేమ పథకాలకు ఎంత ఖర్చు చేశారు అన్న వివరాలు అందులో పొందుపరచడం జరిగింది... ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏపీకి జగన్ ఎందుకు కావాలంటే వైసిపి ప్రభుత్వ పాలనలో ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రజలకు మేలు చేకూర్చే లాగా ఉన్నాయని, ప్రతి ఒక్కరు వైసిపి ప్రభుత్వం పాలనలో లబ్ధి పొందిన వారేనన్నారు... ఆయన ప్రజల కోసం అహర్నిశలు కృషి చేస్తూ గడప వద్దకే సంక్షేమ పథకాలను తెచ్చిపెడుతున్నారని, ఈ పథకాలని వాలంటీర్లు వైసీపీ నాయకుల ద్వారా ప్రతి ఒక్కరికి లబ్ధి చేకూర్చేలా వారు బాధ్యత వహిస్తున్నారన్నారు.. బద్వేల్ మున్సిపాలిటీ పరిధిలోని శ్రీకృష్ణదేవరాయ నగర్ సచివాలయ పరిధిలోని 36కోట్ల నిధులతో వివిధ సంక్షేమ పథకాల ద్వారా ప్రజలు లబ్ధి పొందారున్నారు.. 21 కోట్ల రూపాయలు డైరెక్టర్ బెనిఫిట్ ట్రాన్స్ఫర్ కింద లబ్ధి పొందితే, 16కోట్ల రూపాయలు నాన్ డిపీడీ కింద నిధులను ఈ సచివాలయ పరిధిలో ప్రజలకు లబ్ధి చేకూరేల జరిగిందన్నారు... ఈ కార్యక్రమంలో వార్డు కన్వీనర్ సావిత్రి, ఏషియన్ న్యూస్ అధినేత రాగి మాను ప్రతాప్ కుమార్, పెంచల బాబు, కౌన్సిలర్లు రాగి మాను రవితేజ, మౌలాలి, శేఖర్, వెంకటేశ్వర్లు, వీఆర్వో కేశవ సత్యనారాయణ, ముఖ్య నేతలు కార్యకర్తలు, సచివాలయ అధికారులు, వార్డు వాలంటీర్లు, గృహసారథులు, ప్రజలు పాల్గొన్నారు.

# జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ రుణాలపై అవగాహన సదస్సు



గోకవరం ప్రజా పాలన నవంబర్ 29:మండలంలోని రంపఎర్రంపాలెం గ్రామంలో గోకవరం కో-ఆపరేటివ్ బ్యాంక్ బ్రాంచ్ మేనేజర్ డి శ్రీనివాస్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్ర సహకార బ్యాంకు రుణాలపై అవగాహన సదస్సు బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ పాటి రాంబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బ్యాంకు రుణాలును ఉద్దేశించి మేనేజర్ శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ బ్యాంకు ద్వారా 3 రకాల రుణాలు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. కే సి సి ద్వారా రుణాలు తీసుకుంటే ఒక సంవత్సరం లోపు చెల్లించినట్లయితే వడ్డీ రాయితీ వర్తిస్తుందన్నారు. దీర్ఘకాలిక రుణాలులో రైతు నేస్తం ఒక ఎకరానికి 8 లక్షలు రుణాలు ఇస్తుందని, నూటికి ఒక రూపాయి వడ్డీ ఉంటుందని, వడ్డీ రాయితీ కూడా ఇస్తుందని తెలిపారు. కాల పరిమితి 10 సంవత్సరాలు ఉంటుందన్నారు. అదేవిధంగా ద్వాక్రా రుణాలు, గోల్డ్ లోన్లు కూడా ఇస్తుందని తెలిపారు. ఈ బ్యాంకు ద్వారా జీరో అకౌంట్ చేసిన వారికి ప్రధాన మంత్రి సురక్ష బీమా యోజన పథకం కింద మొదటి సంవత్సరం భీమా సొమ్మును బ్యాంకు వారు చెల్లించడం జరుగుతుందని తెలిపారు. 70 సంవత్సరాలు లోపు ఉన్న ప్రతి ఒక్కరు ఈ బీమాను చేసుకొని రెండు లక్షల రూపాయలు వరకు పొందాలన్నారు. ప్రతి ఒక్కరు గోకవరం కో ఆపరేటివ్ బ్యాంక్ లో జీరో అకౌంట్ చేసుకొని రెండు లక్షల రూపాయల బీమా ను పొందాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కో ఆపరేటివ్ బ్యాంక్ సూపర్వైజర్ కే ప్రదీప్ చంద్ర, స్టాప్ అసిస్టెంట్ బి శ్వేత, సొసైటీ సిబ్బంది శ్రీనివాస్, అప్పన్న బాబు, సొసైటీ డైరెక్టర్ తోట సత్యనారాయణ, డి వెంకటరత్నం, శివ, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# అవినీతిరహిత సమాజ నిర్మాణానికి 'ఆర్టీఐ' దోహదపడుతుంది

**ఏపీ మీడియా అకాడమీ ఛైర్మన్ కొమ్మినేని శ్రీనివాసరావు**



విజయవాడ, ప్రజాపాలన ప్రతినిధి : అవినీతిరహిత సమాజ నిర్మాణానికి సమాచార హక్కు దోహదపడుతుందని సి.రాఘవాచారి ఆంధ్రప్రదేశ్ మీడియా అకాడమీ ఛైర్మన్ కొమ్మినేని శ్రీనివాసరావు పేర్కొన్నారు. 'జనం' మాస పత్రిక ముద్రించిన సమాచార హక్కు చట్టం ప్రత్యేక సంచికను బుధవారం ఆయన ఛాంబర్‌లో విడుదల చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి సంక్షేమ పథకాన్ని పారదర్శకంగా, జవాబుదారీతనంగా అమలు చేస్తుందన్నారు. ప్రజల్లో ప్రశ్నించే తత్వం పెరిగిందని అందుకు అనుగుణంగా పాలకుల పనితీరు కూడా ఎప్పటికపుడు మారుతుందన్నారు. సిఫార్సులతో నిమిత్తం లేకుండా సంక్షేమ పథకాలు అర్హులకు దక్కుతున్నాయని, అందుకు ఆర్టీఐ చట్టం సహాయకారిగా నిలుస్తుందని స్పష్టం చేశారు. బాధ్యతలను విస్మరించకుండా ఆర్టీఐ చట్టం సహాయంతో ప్రశ్నించగలిగే తత్వాన్ని ప్రతి ఒక్కరూ పెంపొందించుకోవాలని ప్రజా ప్రయోజనం ఉన్న ఏ సమాచారాన్నైనా అడగడానికి వెనకాడకూడదని ఆయన చెప్పారు. ఆర్టీఐ చట్టం అమల్లోకి వచ్చాక ప్రభుత్వ కార్యాలయాల్లో ఏం జరుగుతుందో తెలుకునే హక్కు దక్కిందన్నారు. ప్రజాస్వామ్య ప్రక్రియలో, అభివృద్ధిలో చురుకైన పాత్ర నిర్వహించేలా జనానికి ప్రేరణ కలిగించడంలో పత్రికలు బృహత్తర పాత్రను నిర్వహిస్తున్నాయని కొనియాడారు. ఆర్టీఐ చట్టం దరఖాస్తులు, అప్పీళ్లు చేయు విధానం, కేంద్ర, రాష్ట్ర సమాచార కమిషన్‌లు, న్యాయస్థానాల తీర్పులు, దరఖాస్తుదారుల విజయాలు మొదలగు విషయాలను ఆర్టీఐ చట్టం ప్రత్యేక సంచికలో పొందుపరచడం అభినందనీయమని అకాడమీ ఛైర్మన్ కొమ్మినేని శ్రీనివాసరావు అన్నారు. కార్యక్రమంలో అకాడమీ సుసెక్రటరీ ఎం.బాలగంగాధర్ తిలక్, జనం మాసపత్రిక అసోసియేట్ ఎడిటర్, ఆర్టీఐ రిసోర్స్ పర్సన్ కాండ్రేగుల వెంకటరమణ, ఆర్టీఐ చట్టం ఉద్యమకర్త షేక్ నజీర్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రగతిని వివరిస్తూ డిజిటల్ సైన్ బోర్డులను ఆవిష్కరించిన ఎంపీపీ, జడ్పిటిసి



గోకవరం ప్రజా పాలన నవంబర్ 29: మండల కేంద్రం గోకవరం ఎండిఓ కార్యాలయం ఆవరణలో. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రగతిని వివరిస్తూ సచివాలయం నెంబర్-3 లో ఏర్పాటుచేసిన డిజిటల్ సైన్ బోర్డులను బుధవారం సాయంత్రం ఎంపీపీ సుంకర శ్రీవల్లి వీరబాబు, జెడ్పిటిసి దాసరి శ్రీరంగ రమేష్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలో పలు సంక్షేమ,అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నారని, సీఎం జగన్ చేసిన అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తూ సచివాలయము నెంబర్-3 లో ఈరోజు డిజిటల్ సైన్ బోర్డులను ఆవిష్కరించడం జరిగింది అన్నారు. అదేవిధంగా ఆడుదాం ఆంధ్ర సంబంధించిన లోగోను కూడా వారు ఆవిష్కరించారు. రాష్ట్ర అభివృద్ధికి సీఎం జగన్ విపరీతంగా కృషి చేస్తున్నారని,ఆయన శ్రమను గుర్తించి రానున్న ఎన్నికలలో వైఎస్ఆర్సిపి కి ఓటు వేసి జగన్ ను తిరిగి ముఖ్యమంత్రి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కే పద్మజ్యోతి, ఎమ్మార్వో శ్రీనివాసరావు, ఈవోపీఆర్డి రాజేశ్వరరావు,ఎంపీటీసీ తోలేటి రమ్యశ్రీ రాంప్రసాద్, పంచాయతీ సెక్రెటరీ టంకాల శ్రీనివాస్ రావు,టౌన్ వైఎస్ఆర్సిపి కన్వీనర్ చింతల అనిల్ కుమార్, బాడిత బోయిన చిన్ని, నందూరి బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

# బాబు, పవన్ ల వేట మొదలైంది యువగళంతో చిరుత సంచారం

**సునామీని ఆపలేని జగన్.వైసీపీ గుండె దడదడ.**




గోకవరం ప్రజా పాలన నవంబర్ 29.: రాష్ట్రంలో సభలు, ర్యాలీలకు అనుమతించిన సుప్రీంకోర్టు. జనసేన, టిడిపి పొత్తుతో రాష్ట్రంలో మార్పు మొదలైందని రాష్ట్ర టిడిపి ఎస్సీ సెల్ కార్యదర్శి గునిపే భరత్ అన్నారు. ఈ ప్రభుత్వం ప్రజల విశ్వసనీయత కోల్పోయిందని, ఈ విషయం సర్వేల ద్వారా జగన్ %డ% కో కి అర్థమైందని గునిపే భరత్ అన్నారు. ఈ ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు ఏం చేసిందని? , రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఆందోళనకరంగా ఉందని ,రాష్ట్రం అప్పులు ఊబిలో కూరుకుపోయిందని, ఏపీలో ప్రజాస్వామ్యం లేదని. అరాచకం మాత్రమే ఉందని, అనచి వేతలు , దాడులు పెరిగిపోయాయని . వైసిపి తీరుతో ప్రజలు ఇసుకుపోయారని. బాబు, పవన్ లు ప్రజల్లో తిరిగితే ఎన్నికల్లో ఓడిపోతామని జగన్ కు తెలిసిపోయిందని, మళ్లీ జగన్ అధికారంలోకి వస్తే ప్రజలు రాష్ట్రంలో ఉండలేని పరిస్థితి వస్తుందని, అందుకే ఏపీని కాపాడుకోవాలని ఒక ఒకపక్క బాబు, పవన్ లు పులుల్ల రాష్ట్రంలో వేట మొదలుపెట్టారని , మరో ప్రక్క యువగళం పేరుతో లోకేష్ రాష్ట్రవ్యాప్తంగా చిరుతల సంచారం చేస్తున్నాడని, ఇక అడివిలో ఉన్న( రాష్ట్రంలో ఉన్న) నక్కలు, తోడేళ్లు, ఎలుగుబంట్లు పై వేట మొదలైందని, తెలుగుదేశం, జనసేన పొత్తుతో 2024 లో అధికారం చేపట్టి అందరు లెక్కలు తేలుస్తారని, అది విధి ధర్మం అని రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ కార్యదర్శి గునిపే భరత్ అన్నారు.








**కావలెను**

స్నేహ గ్రూప్, హైదరాబాద్ నందు పనిచేయుటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను.
నెలకు రూ.15,000/- జీతం,
ట్రావెలింగ్ అలవెన్సు, ఇన్సెంటివ్ ఇవ్వబడును.
ఆసక్తి గలవారు మీ వివరాలని
ఈ క్రింది నెంబర్ కి వాట్సాప్ చేయగలరు.
7660027683, 91549 58315













## నరసరావుపేట టౌన్ బాప్టిస్ట్ చర్చి అధ్యక్షులు పంగులూరి విజయ్ కుమార్, జయమ్మల వివాహ వేడుకలు



పల్నాడు జిల్లా. నరసరావుపేట. నవంబర్ 29( ప్రజా పాలన ప్రతినిధి.): నరసరావుపేట బాప్టిస్ట్ చర్చి చైర్మన్ పంగులూరి విజయకుమార్ యొక్క 22వ వివాహ వేడుకలు బాప్టిస్ట్ చర్చి విశ్వాసులు అనుబంధ గ్రామాల పాస్టర్లు మరియు బాప్టిస్ట్ చర్చి పాస్టర్ రెవరెండ్ మున్నంగి ఎలీషా పంగులూరి విజయకుమార్ జయమ్మ దంపతులను ఆశీర్వదించి ఘనంగా సన్మానించినారు .ఈ సందర్భంగా పాస్టర్ రెవరెండ్ మున్నంగి ఎలీషా మాట్లాడుతూ పంగులూరి విజయకుమార్ దేవునియందు భయభక్తులు కలిగి సంఘము యొక్క విశ్వాసులకు నమ్మకమైనటువంటి దాసునిగా దేవుని పరిచర్యను చేస్తూ దేవుని యొక్క పరిచర్యను విస్తారపరిచే విధంగా ఆ దేవుడు విజయకుమార్ యొక్క దంపతులను వాడుకోవాలని మరియు విజయ్ కుమారి యొక్క దంపతులకు ఆ యొక్క దేవాతి దేవుడు నిండు నూరేళ్లు మంచి ఆరోగ్యాన్ని ఇవ్వాలని ఆశీర్వదించినారు. ఈ కార్యక్రమంలో చర్చి సంఘ సభ్యులు బంధుమిత్రులు పాల్గొన్నారు.

## జగన్‌ను కలిసిన ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ కందుల ఎజ్రా



పల్నాడు జిల్లా .నరసరావుపేట .నవంబర్ 29 ( ప్రజా పాలన ప్రతినిధి.): ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిని తాడేపల్లి లోని సీఎం క్యాంప్ ఆఫీసులో మర్యాదపూర్వకంగా కలిసిన ఆంధ్రప్రదేశ్ ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ కందుల ఎజ్రా. బుధవారం ఉదయం తాడేపల్లిలోని సీఎం క్యాంప్ ఆఫీస్ వద్ద వందమంది ఎస్సీ కార్మికులకు సప్లై కార్మికులకు సెప్టిక్ ట్యాంక్ వాహనాలను అందజేశారు. ఈ సందర్భంగా స్టేట్ ఎస్సీ కార్పొరేషన్ కందుల ఎజ్రా మాట్లాడుతూ ఈరోజు సీఎం జగన్ మోహన్ రెడ్డిని కలవడం జరిగిందని తెలిపారు ఆంధ్రప్రదేశ్ ను అభివృద్ధి బాటలో నడిపిస్తున్నందుకు సీఎం జగన్ కు కృతజ్ఞతలు తెలిపారు.

## మెగా కన్వెన్షన్ హాల్ ప్రారంభం



పల్నాడు జిల్లా .నరసరావుపేట. నవంబర్ 29 (ప్రజా పాలన ప్రతినిధి.)నరసరావుపేట పట్టణంలోని నూతనంగా నిర్మించిన మెగా కన్వెన్షన్ హాల్ ను రాజ్యసభ సభ్యులు ఆళ్ల అయోధ్య రామి రెడ్డి మరియు నరసరావుపేట శాసనసభ్యులు డా.గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు. అనంతరం ముస్లిం మత పెద్దలు ఏర్పాటు చేసిన ప్రత్యేక ప్రార్థనలు పాల్గొని అనంతరం షేక్ షౌకత్ అలీ మరియు సర్తాజ్ ఆలీ బ్రదర్ కు అభినందనలు తెలిపారు..ఈ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

## జగ్గంపేటలో అర్ధనారీశ్వరుడు విగ్రహ ప్రతిష్టాపన



జగ్గంపేట ప్రజాపాలన ప్రతినిధి: స్థానిక శెట్టిబల్జిపేట శివారు వేంచేసి ఉన్న శ్రీశ్రీశ్రీ ధన సత్తమ్మ అమ్మవారి ఆలయం వద్ద అర్ధనారీశ్వరుడు విగ్రహ ప్రతిష్ట మహోత్సవం జరిగింది. ఈ విగ్రహాన్ని జగ్గంపేట వాస్తవ్యులు సంగిరెడ్డి గణేశ్వరరావు, వీర్రాజు దంపతులు అందించడం జరిగింది. విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో ఎస్వీఎన్ అప్పలరాజు, వైభోగుల కొండబాబు యాదవ్, సిమ్మా ముత్యాలు, పాలిక వీరబాబు, కొమ్ము అర్జున్, సింహా దుర్గాప్రసాద్, కాకర నాగేశ్వరరావు, కిల్లి శంకర్, సంగిరెడ్డి వారి కుటుంబ సభ్యులు అధిక సంఖ్యలో భక్తులు గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది.

# రాష్ట్ర వ్యాప్తంగా "ఆంధ్రప్రదేశ్ కు జగనే ఎందుకు కావాలి"



పల్నాడు జిల్లా .నరసరావుపేట .నవంబర్ 29 (ప్రజాపాలన ప్రతినిధి): ఇదివరకు ఎన్నడూ లేని విధంగా ఎన్నడూ చూడని విధంగా ప్రతి పట్టణాల్లో, గ్రామాల్లో లివైయస్ జగన్మోహన్ రెడ్డిలి ప్రభుత్వంలో అభివృద్ధి జరిగిందని నరసరావుపేట శాసనసభ్యులు డా.గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. బుధవారము నరసరావుపేట పట్టణంలోని 7వ వార్డులోని సచివాలయంలో మంగళవారం వై ఏపీ నిడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి శాసనసభ్యులు డా.గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ఆ సచివాలయం పరిధిలో అమలు చేసిన సంక్షేమ పథకాలకు సంబంధించిన పట్టికను మా నమ్మకం నువ్వే జగన్ పేరిట ఆవిష్కరించారు. అనంతరం స్థానికి పార్టీ నాయకులుతో కలిసి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జెండా ఆవిష్కరణ చేసి వార్డులో స్థానికులతో సమావేశమయ్యారు. వారిని ఉద్దేశించి లిగౌరవ శాసనసభ్యులు డా.గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ లిజగన్మోహన్ రెడ్డిలి గారు వచ్చిన తర్వాత రాకముందు గల తేడాలను ప్రతి ఒక్కరూ గమనించి ప్రజలకు అవగాహన పరిచి 2024 సార్వత్రిక ఎన్నికల్లో వైయస్సార్సీపి గెలిపించే దిశగా ప్రజలలో చైతన్యం తీసుకురావాలని పిలుపునిచ్చారు. లిజగన్మోహన్ రెడ్డి గారులి ఇదివరకు పాలించిన ప్రభుత్వాలు గానీ నాయకులను కానీ వాళ్ల పార్టీ వాళ్లకి వాళ్లకు ఎవరు ఉపయోగపడతారో అనుకున్నరో వాళ్ళకే సంక్షేమ పథకాలు అమలు చేసిన పరిస్థితులు ఉన్నాయని లిజగన్మోహన్ రెడ్డి గారులి అవి చూడకుండా అర్హత ఒకటే ప్రామాణికంగా తన మన బేదం లేకుండా అందరికీ సంక్షేమ పథకాలు అందజేశారన్నారు. అందుకే ప్రతి ఒక్కరూ జగన్ వెంట నిలవాలని చెప్పారు. ఈ వార్డు లోని సచివాలయం పరిధిలో గల రూ.21 కోట్ల 10 లక్షల రూపాయలు ప్రజా సంక్షేమం కోసం ఈ ప్రభుత్వం ఖర్చు చేసిందని చెప్పారు. ఈ నాలుగున్నరేళ్ల కాలంలో జరిగిన అభివృద్ధిని సమీక్షించి భవిష్యత్తులో జరగాల్సిన వాటి గురించి కూడా చర్చించారు. లిజగన్మోహన్ రెడ్డి వచ్చిన తర్వాతే ఇంత అద్భుతమైన అభివృద్ధి ఇక్కడ చూడగలుగుతున్నామని చెప్పారు. ఇంత జరుగుతున్నా ప్రతిపక్షాలు అభివృద్ధి చేయడం లేదు సంక్షేమ పథకాలు ఇచ్చి ప్రజలను సోమర్లను చేస్తున్నారని విమర్శించడం తగదన్నారు. అటువంటి వ్యాఖ్యలు ఎవరైనా చేస్తే తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, వివిధ కార్పొరేషన్ చైర్మన్లు, డైరెక్టర్లు, వార్డు ఇన్చార్జిలు, సచివాలయ సిబ్బంది, వాలెంటీర్లు, సచివాలయ కన్వీనర్ లు, సచివాలయ గృహసారథులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్యాన్ని కాపాడుదాం



పోరుమామిళ్ల ప్రజా పాలన ప్రతినిధి : బహుజన సమాజ్ పార్టీ నియోజకవర్గ కార్యనిర్వాహక కార్యదర్శి, డి కోడూరు మండలం ఇంచార్జ్ రామలక్ష్మయ్య ఆధ్వర్యంలో నియోజకవర్గ ఇంచార్జ్ నుసిమి గౌస్ పీర్ మాట్లాడుతూ రామసముద్రం, అక్కుపాలెం, బి కోడూర్, గుంతపల్లి గ్రామాలలో పోరుమామిళ్ల టౌన్ విజన్ కోచింగ్ సెంటర్ ప్రాంగణంలో డిసెంబర్ 6న జరుగు బహుజన రాజ్యాధికార చైతన్య సభ కరపత్రాలను పంపిణీ చేస్తూఎన్నో ఏళ్లుగా అగ్రకుల పార్టీలు అధికార దాహం తో పేద ప్రజలను మత్తులోముంచి,పేదరికాన్ని ఆసరగా చేసుకొని,డబ్బులు ఎర గా వేసిఓట్లు దండుకొని, రాజ్యాధికారం తమ గుప్పిట్లో పెట్టుకొని మన నోట్లో మట్టి గొట్టి,కులాలు గా, మతాలు గా, వర్గాలు గా,విభజించిఉచిత పథకాల తో మనల్ని మభ్యపెట్టి...వాళ్ళు రాజభోగాలు అనుభవిస్తూ, మనల్ని బిచ్చగాళ్ళు గా మార్చేశారు.ఇన్నాళ్లు బహుజన రాజకీయాలకు బలమైన నాయకుడు లేక, వెలి బోయిన మన రాజకీయాలకుఊపిరి పోయడానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు బొక్క పరంజ్యోతి గారు, కడప జిల్లా ఇన్చార్జ్ సగిలిగురప్ప గారు బహుజన యువ నాయకులకు అవకాశం ఇచ్చారు. మనం అంటే ఏంటో మన ఐక్యత ఏంటోఈ రాష్ట్ర రాజకీయాలకు రుచి చూపించాల్సిన తరుణం ఆసన్నమైంది ఎస్సీ ఎస్టీ బీసీ ముస్లిం మైనారిటీ ప్రజలందరూ ఒక సమూహంగా ఏర్పడి మీ అమూల్యమైన ఓటు బహుజన సమాజ్ పార్టీ ఏనుగు గుర్తుకు ఓటు వేయండి వేయించండి. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్, సావిత్రిభాయ్ పూలే, మహాత్మా జ్యోతిరావు పూలే, ఛత్రపతి శివాజీ మహారాజ్, పెరియార్ రామస్వామి, సంత రవి దాస్, సాహు మహారాజ్ ,కొమరం భీమ్, అబ్దుల్ కలాం లాంటి ఎందరో మహనీయుల ఆశయసాధనకై కృషి చేస్తూ,భారత రాజ్యాంగమే మ్యానిఫెస్టో గా,మన భవిషత్తు కోసం పోరాడుతున్న,బహుజన్ సమాజ్ పార్టీ ఏనుగు గుర్తుకే ఓటయ్యండి.రాజ్యాంగం లోని ఆర్టికల్స్ ని ఒక్కొక్కటిగా మారుస్తూ మనకు మన ఉనికిని ప్రశ్నార్థకంగా మారుస్తున్నా బీజేపీ, వైసిపి, టిడిపి,75 సంవత్సరాలనుండి మనల్ని మోసం చేసిన కాంగ్రెస్ మన పేద జాతులను అధోగతి పాలు చేస్తున్న ఈ రాజకీయా పార్టీలను బొంద పెట్టి,ప్రజాస్వామ్యనికి ఊపిరి పోస్తున్న""బహుజన్ సమాజ్ పార్టీ ""ని బలపరచండి.మహనీయులు మనకోసం, మన ఆత్మగౌరవం కోసం, మనల్ని ఎప్పటికైనా పాలకులను చేయాలని తపించిన ఆశయం కోసం.... వారు కన్న కలలను నిజం చేసినప్పుడే మనం మన మహా పురుషులకు ఇచ్చే నిజమైన ఘన నివాళి. అని ప్రజలకు తెలియజేయడమైనది.

## ప్రజలకు మేలు చేస్తున్న జగన్‌ని మళ్ళీ గెలిపించుకుందాం... గోపిరెడ్డి ని హ్యాట్రిక్‌గా ఎమ్మెల్యేగా గెలిపిద్దాం..



పల్నాడు జిల్లా. నరసరావుపేట రూరల్. నవంబర్ 29( ప్రజాపాలన ప్రతినిధి.): రొంపిచర్ల మండలం సంతగుడి పాడు గ్రామంలో 24 గంటల త్రీఫేస్ విద్యుత్ సరఫరా కొరకు గ్రామంలో 90 లక్షల రూపాయలతో నరసరావుపేట శాసనసభ్యులు డా.గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మరియు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా డా.గోపిరెడ్డి మాట్లాడుతూ గ్రామంలో మొత్తం 90 లక్ష రూపాయలతో 11 కె.వి నూతన లైన్ 4 %ఎ.ఎ, 50 ఎ.ఎ% మేరకు %ూ.ు% లైన్, 300 నూతన విద్యుత్ స్తంభాలు 24 గంటల త్రీఫేస్ విద్యుత్ సరఫరా పనులు కొరకు గ్రామ పెద్దలతో కలిసి భూమి పూజ నిర్వహించారు. అదే విదంగా 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమంలో భాగంగా వివిధ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల ద్వారా ప్రజలకు అందించిన వివరాలు తెలిపే డిస్ప్లేబోర్డును ఆవిష్కరించారు. ఈ గ్రామంలో 30 కోట్ల రూపాయలతో అభివృద్ధి సంక్షేమం ప్రజలకు అందజేశామని తెలిపారు. జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక విద్య, వైద్య, వ్యవసాయ, విద్యుత్ రంగాల్లో వినూత్న సంస్కరణలను తీసుకొచ్చి ఇటు సంక్షేమం, అటు అభివృద్ధిలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం దేశంలోనే అగ్రగామిగా ఉందని అన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో అమలు కాని సంక్షేమ పథకాలు మన రాష్ట్రంలోనే అమలవుతున్నాయని చెప్పారు. అందుకే ప్రతి ఒక్కరూ జగన్ వెంట నిలవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో సంబంధించిన విద్యుత్ అధికారులు డిఈ గారు, ఏడీలు, ఏఈలు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, వివిధ కార్పొరేషన్ చైర్మన్లు, డైరెక్టర్లు, మండల కన్వీనర్, మండల మార్కెట్ యార్డ్ చైర్మన్, జిల్లా యూత్ అధ్యక్షులు, ఎంపీటీసీలు, సర్పంచులు, గ్రామ పెద్దలు సచివాలయ సిబ్బంది, వాలెంటీర్లు, సచివాలయ కన్వినర్ లు, సచివాలయ గృహసారధులు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా నిల్వ ఉంచిన స్పటిక, నల్ల బెల్లం స్వాధీనం



దాచేపల్లి ప్రజాపాలన న్యూస్ : పల్నాడు జిల్లా , దాచేపల్లి పట్టణంలోని ఫాతిమా బీఈడీ కాలేజ్ సమీపంలో ఉన్న ఒక గోడౌన్ లో అక్రమంగా నిల్వ ఉంచిన 264 బస్తాలు స్పటిక , నల్ల బెల్లంను స్థానిక పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా గురజాల డి.ఎస్.పి పల్లపురాజు మాట్లాడుతూ శ్రీనివాసరావు గోడౌన్ లో వచ్చిన సమాచారం మేరకు సీఐ సురేంద్ర బాబు, ఎస్ఐ సంధ్యారాణి తనిఖీలు నిర్వహించగా నాటు సారాకు ఉపయోగించే 150 బస్తాలు నల్ల బెల్లం,114 బస్తాలు స్పటిక పట్టుకోవడం జరిగిందని, వీటి విలువ సుమారు 5 లక్షల ఉంటుందని అన్నారు. ఈ కేసు కు సంబంధించిన నిందితుడు ప్రస్తుతం పరార్ లో ఉన్నాడని నిందితుడు మీద గతంలో 2019లో దాచేపల్లి పోలీస్ స్టేషన్లో ఇదే కేసు నమోదు చేయడం జరిగిందని, 2023లో సబ్ అధికారులు పట్టుకోవడం జరిగిందని అన్నారు.త్వరలోనే నిందితుని పట్టుకొని కేసు నమోదుచేసి దర్యాప్తు చేయడం జరుగుతుందని తెలిపారు.

## జగ్గంపేట నియోజకవర్గంలో చేనేత కార్మికులకు చేయూత కల్పిస్తానన్న సూర్యచంద్ర



జగ్గంపేట ప్రజాపాలన ప్రతినిధి:జగ్గంపేట నియోజకవర్గంలో జనసేన పార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారి ఆశీస్సులతో జనసేన పార్టీ ఇంచార్జ్ పాటంశెట్టి సూర్యచంద్ర ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న లిజనం కోసం జనసేన మహాయజ్ఞం 721వ రోజులోలి భాగంగా జగ్గంపేట మండలం రామవరం గ్రామంలో ఇంటింటికీ తిరుగుతూ జనసేన పార్టీని నియోజకవర్గంలో బలోపేతం చేస్తున్న ఇంచార్జ్ సూర్యచంద్ర. జనసేన పార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారు చేనేత కార్మికులకు, వారి స్వహస్తాలతో నేసే చేనేత వస్త్రాలకు బ్రాండ్ అంబాసిడర్ గా ఉన్న విషయం తెలిసిందే. ఈ సందర్భంగా సూర్యచంద్ర మాట్లాడుతూ నియోజకవర్గంలోని చాలా గ్రామాలలో ఉన్న చేనేత కార్మికులు అందరికీ జనసేన పార్టీ అండగా ఉంటుందని అన్నారు. జనసేన పార్టీ గెలిచిన తర్వాత చేనేత కార్మికులు మగ్గాలు కొనుక్కోవడానికి ప్రభుత్వం నుండి సబ్సిడీ ద్వారా లోన్లు ఇప్పించడమే కాకుండా. వారే సొంతంగా ముడి సరుకు కొనుగోలు చేసి చీరలు, వస్త్రాలు తయారుచేసేవిధంగా వారికి ప్రోత్సాహం అందించి, చేనేత కార్మికులను అన్ని విధాలుగా ఆదుకుని చేనేత కార్మికులే వ్యాపారవేత్తలుగా ఎదిగే విధంగా చేస్తామని హామీ ఇచ్చారు.


## క్షయ వ్యాధిగ్రస్తులకు పౌష్టికాహారం అందజేత




బద్వేల్ ప్రజాపాలన ప్రతినిధి : కడప జిల్లా బద్వేల్ లోజాతీయ క్షయ వ్యాధి నిర్మూలనలో భాగంగా బద్వేల్ లోని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో క్షయ వ్యాధిగ్రస్తులకు పౌష్టికాహారం అందించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు వైద్యాధికారి డాక్టర్ రవిబాబు మాట్లాడుతూ ప్రధానమంత్రి టీవీ ముక్త్ భారత్ అభియాన్ లో భాగంగా క్షయ వ్యాధిగ్రస్తులకు కేంద్ర పవర్ గ్రిడ్ సంస్థ ఆధ్వర్యంలో వారికి పౌష్టికాహారం అందించడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బద్వేల్ నియోజకవర్గం లో 150 మందికి అందించడం జరిగిందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ డాక్టర్ రాంప్రసాద్, డాక్టర్ జోష్ణ, క్షయ వ్యాధి పర్యవేక్షకులు ఏ నరసింహ ప్రసాద్ బ్రహ్మారెడ్డి ఎస్ టి ఎస్ భారతి %జూఎష్ట్రజ% లక్ష్మీదేవి, రక్త పరీక్షానిపుణులు వెంగళరావు పాల్గొన్నారు.

## తెదేపా భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం

నరసాపురం, నవంబర్ 29 (ప్రజాపాలన ప్రతినిధి) : తెలుగుదేశం పార్టీ




ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమం బుధవారం పట్టణంలోని 30వ బూత్ పరిధిలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నరసాపురం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పొత్తూరి రామరాజు పార్టీ శ్రేణులతో కలిసి పాల్గొని చంద్రబాబునాయుడు భవిష్యత్తుకు గ్యారంటీ పథకంలో భాగంగా రైతులు, మహిళలు, విద్యార్థులకు, యువతకు అమలు చేయనున్న పథకాలను ప్రజలకు వివరించి భవిష్యత్తు గ్యారెంటీ బాండ్లను అందజేశారు. ఈకార్యక్రమంలో తెదేపా రాష్ట్ర అగ్నికుల క్షత్రియ సాధికార కమిటీ కన్వీనర్ కొప్పాడ రవీంద్రనాథ్ ఠాగూర్, యూనిట్ ఇంచార్జ్ షేక్ హుస్సేన్, బూత్ కన్వీనర్ కోసూరి త్రినాద్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ఓటర్ల జాబితాపై తెదేపా నేతల ఫిర్యాదు



భీమవరం, నవంబర్ 29 (ప్రజాపాలన ప్రతినిధి) : పశ్చిమగోదావరి జిల్లా నరసాపురం పార్లమెంట్లోని ఓటర్ల జాబితాలోని అంశాలను పరిశీలించి నవీకరించాలని ఉండి శాసనసభ్యులు మంతెన రామరాజు, తెదేపా రాష్ట్ర కోశాధికారి మెంటే పార్థసారథిలతో కలిసి జిల్లా తెదేపా అధ్యక్షురాలు తోట సీతారామలక్ష్మి జిల్లా ఎన్నికల అధికారి, పశ్చిమగోదావరి జిల్లా కలెక్టరు పి ప్రశాంతికి వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా తోట సీతారామలక్ష్మి మాట్లాడుతూ నరసాపురం పార్లమెంటులోని అన్ని నియోజకవర్గాల ఓటర్ల జాబితాలలో ముద్రణ లోపాలు మరణించిన వారి ఓట్ల తొలగింపు, చిరునామా బదిలీ, ఒకే డోర్ నెంబర్లో అధిక ఓటర్ల నమోదు అంశాలపై నియోజక వర్గాల ఎన్నికల అధికారులకు రాతపూర్వకంగా అభ్యంత రాలను నియోజకవర్గ శాసనసభ్యులు, ఇన్చార్జిలు లేఖల ద్వారా తెలియపరచడం జరిగిందని అవే అంశాలను జిల్లా కలెక్టరుకు లేఖద్వారా అందజేశామని లేఖలోని అంశాలను విచారించి చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారని అన్నారు. ఉండి శాసనసభ్యులు మంతెన రామరాజు మాట్లాడుతూ ఓటర్ల చిరునామా బదిలీ దరఖాస్తుల విచారణను వేగవంతం చేయాలని అత్యధిక ఓటర్లు కలిగిన అపార్ట్మెంట్ల సమూహాల వద్ద ప్రత్యేక ఎన్నికల పోలింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని కోరారు. పార్లమెంట్ ఎన్నికల సమన్వయకర్త, పార్టీ రాష్ట్ర కోశాధికారి మెంటే పార్థసారథి మాట్లాడుతూ జీరో డోర్ నెంబర్ కలిగిన ఓటర్ల తనిఖీ ఒకే డోర్ నెంబర్లోని అత్యధిక ఓటర్ల తనిఖీ చనిపోయిన వారి ఓట్లను తొలగింపు చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో జిల్లా ఐటీడీపీ అధ్యక్షుడు ఉప్పులూరి చంద్రశేఖర్, జిల్లా ఎన్నికల పర్వేక్షణా సమన్వయకర్త మరపట్ల శ్యాంబాబు, ఉండి మండల టిడిపి అధ్యక్షుడు కరిమేరక నాగరాజు, కామన రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# ఏపీలో హైవోల్టేజ్ పాలిటిక్స్...




విజయవాడ, నవంబర్ 29, :తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలు ఎప్పుడూ ఊహించనంత హైవోల్టేజ్ పొలిటికల్ హైవ్ క్రియేట్ చేస్తున్నాయి. ఈ సారి మూడు ప్రధాన పార్టీలు తలపడుతున్నాయి. రెండు జాతీయ పార్టీలతో బీఆర్ఎస్ హోరాహోరీ తలపడుతుంది. ఎవరు ముందున్నారు.. ఎవరు వెనుకబడ్డా రన్న సంగతి పక్కన పెడితే.. చివరి బాల్ వరకూ విజయం కోసం ప్రయత్నించడమే కీలకం. ఆ దిశగా రాజకీయ పార్టీలు ఎక్కడా తగ్గడం లేదు. పూర్తి స్థాయిలో తమ ఎఫర్ట్స్ పెడుతున్నాయి. ఎప్పటికప్పుడు ప్రత్యర్థి రాజకీయ పార్టీలకు కౌంటర్ ఇవ్వడానికి తగ్గడం లేదు. అదే? సమయంలో ఎలక్షనీరింగ్ విషయంలోనూ తమ సత్తా చూపిస్తున్నాయి. ఇప్పుడు ఎలక్షనీరింగ్ అంటే.. డబ్బులు ఖర్చు పెట్టడమే. తెలంగాణ రాజకీయాల్లో చివరి క్షణాల్లో మార్పులు తీసుకు రావడానికి రాజకీయ పార్టీలు చేయని ప్రయత్నాలు అంటూ లేవు. ఎంత తీవ్రంగా రాజకీయ పార్టీలు ప్రయత్నిస్తున్నాయనేది రైతు బంధు అంశంతోనే అర్థం చేసుకోవచ్చు. హరీష్ రావు వ్యాఖ్యల కారణంగా రైతు బంధు పంపిణీకి ఇచ్చిన అనుమతిని రద్దు చేస్తూ ఈసీ నిర్ణయం తీసుకుంది. కానీ అసలు విషయం కంటే.. కాంగ్రెస్ పార్టీ అడ్డుకుందనే ప్రచారం బీఆర్ఎస్ నేతలు విస్తృతంగా చేశారు. రేవంత్ రెడ్డి రాసినట్లుగా ఉన్న ఓ లెటర్, కొన్ని మీడియా సంస్థల క్లిప్పింగ్‌తో విస్తృతంగా బీఆర్ఎస్ సోషల్ మీడియా ప్రచారం చేసింది. దీంతో రేవంత్ రెడ్డి ఫేక్ ప్రచారాలు చేస్తున్నారని మండిపడాల్సి వచ్చింది. అయితే ఇక్కడ వాటిని నమ్మేవారు కూడా ఉంటారు బీఆర్ఎస్‌కు కావాల్సింది అదే. ఒక్క బీఆర్ఎస్ పార్టీకే కాదు.. ఏ పార్టీది అయినా అదే వ్యూహం. తప్పా ఒప్పా అన్నది కాదు. ప్రజల్ని నమ్మించగలిగి.. ఓటర్లను తమ వైపు తిప్పుకోవడమో.. లేదా.. ప్రత్యర్థి పార్టీకి వ్యతిరేకం చేయడమో కీలకంగా భావిస్తున్నారు. అందు కోసం.. తప్పొప్పులు అనే పారామీటర్స్ పెట్టుకోకుండా రాజకీయం చేస్తున్నారు. ఒకప్పుడు ఎన్నికల ప్రచారం అంటే.. పాంప్లెట్లు, గోడలపై పోస్టర్లు ఆ తర్వాత పత్రికల్లో ప్రకటనలు. వాటికే ఖర్చు తడిసి మోపెడవుతుంది. కానీ ఇప్పుడు కొత్త కొత్త ప్రచార పద్దతులు అందుబాటులోకి వచ్చాయి. అందులో మొదటిది డిజిటల్ ప్రచారం. యూట్యూబ్, వెబ్ సైట్స్, యాప్స్ ఏది ఓపెన్ చేసినా తెలంగాణ పార్టీల ప్రకటనలే కనిపిస్తున్నాయి. సోషల్ మీడియా ప్రచారానికి ఇప్పటి వరకూ బీఆర్ఎస్ పార్టీ కనీసం పది కోట్ల వరకూ ఖర్చు పెట్టి ఉంటుందని అంచనా. కాంగ్రెస్ పార్టీ కూడా ఏ మాత్రం తగ్గలేదు. బీఆర్ఎస్ అంత కాకపోయినా దాదాపుగా ఎనిమిది కోట్లు ఖర్చుపెట్టి ఉంటాయని చెబుతున్నారు. యూట్యూబ్ యాడ్స్, వెబ్ సైట్ ప్రకటనలు ఇలా డిజిటల్ ప్రచారం కోసం పెద్ద ఎత్తున రాజకీయ పార్టీలు ఖర్చు పెట్టాయి. ఇక పత్రికా ప్రకటనల గురించి చెప్పాల్సిన పని లేదు. ప్రతి రాజకీయ పార్టీ ఫుల్ పేజీ ప్రకటనలు ఇస్తున్నాయి. కాంగ్రెస్ పార్టీకి మేలు కలిగేలా కొత్తగా కర్ణాటక ప్రభుత్వం కూడా తెలంగాణలో ప్రకటనలు ఇచ్చింది. కానీ ఎక్కడా కాంగ్రెస్ ప్రస్తావన లేకుండా జాగ్రత్త పడింది. తమ రాష్ట్రంలో అన్ని హామీలు అమలు చేస్తున్నామని చెప్పడమే ఉద్దేశం. ఈ ప్రకటనల ఖర్చు ఏ స్థాయిలో ఉంటుందో చెప్పడం కష్టం. పోలింగ్ వరకూ పత్రికల్లో ప్రకటనలు ఇచ్చుకునే అవకాశం ఉంది. అప్పటి వరకూ ఖర్చు పెడుతూనే ఉంటారు. ఇక బరిలో ఉన్నరాజకీయ పార్టీ అభ్యర్థి తాను గట్టిగా నిలబడ్డానని చెప్పుకోవాలని.. నిరూపించుకోవాని అనుకుంటే.. ఊహించనంత హంగామా చేయాలి. ర్యాలీలతో హోరెత్తించారు. సభలు.. సమావేశాలు పెట్టాలి. ఇలాంటి వాటికి అయ్యే ఖర్చు గురించి అంచనా వేయడం కష్టమే. ప్రధాన నేతలకు కొంత మంది అనుచరులు ఉన్నప్పటికీ.. ఎక్కువ మందిని రోజుకూలీ ఇచ్చి తెచ్చుకోవాల్సిందే. ప్రచారంలో జెండాలు పట్టుకుని తిరిగే వారందా దాదాపుగా రోజు కూలీలే. ఆ పార్టీ ఈ పార్టీ అనే తేడా లేదు. అన్ని పార్టీలు ఇష్టం వచ్చినట్లుగా ఖర్చు పెట్టేనంకుంటున్నాయి. ఎందుకంటే.. దూ ఆర్ డై ఎలక్షన్ లాగామారిపోయింది. తెలంగాణలో రాజకీయం రాజకీయంలా సాగుతోంది. దాడులు, దౌర్జన్యాలు, ఓటర్లజాబితాలో అవకతవకలు వంటి వివాదాలు లేవు. అయినా రాజకీయం హై వోల్టేజ్ పద్దతిలో సాగుతోంది. అదే ఏపీలో ఎన్నికలు ఎలా జరుగుతాయన్నది మాత్రం ఊహించడం కష్టం. ఎందుకంటే అక్కడ ఉన్న పరిస్థితుల్ని చూస్తే దాడులు, దౌర్జన్యాలు చాలా కామన్. పోలీసు వ్యవస్థ పనితీరుపై తీవ్ర విమర్శలు ఉన్నాయి. ఓటర్ల జాబితాలో అవకతవకలపై వస్తున్న ఆరోపణలు అన్నీ ఇన్నీ కావు. ఎలాగైనా రెండో సాగి గెలవాలని వైసీపీ.. అధికారం దక్కించుకోవాలని టీడీపీ, జనసేన కూటమి ప్రయత్నాలు చేస్తాయి. దూ అర్ డై అన్నట్లుగా తలపడతాయని చెప్పాల్సిన పనిలేదు. తెలంగాణలో ఉన్న పరిస్థితి రెండు, మూడింతలు ఎక్కువ ఉద్రిక్త పరిస్థితి.. అంతకు మించి ఖర్చులు కూడా ఉంటాయనడంతో సందేహం లేదు. అందుకే.. తెలంగాణ ఎన్నికల పరిస్థితిని చూస్తున్న వారికి.. ఏపీలో ఎన్నికలు ఎలా ఉంటాయోనన్న ఆసక్తి ఏర్పడుతోంది.

## కోర్టు వ్యాఖ్యలను వక్రీకరరిస్తున్న నీలి మీడియా



భీమవరం, నవంబర్ 29 (ప్రజాపాలన ప్రతినిధి) : జగన్ ప్రభుత్వం చంద్రబాబుపై పెట్టిన స్కిల్ డెవలప్మెంట్ అక్రమ కేసులో చంద్రబాబు బెయిల్ రద్దు చేయాలంటూ ఏపీ సిఐడి సుప్రీంకోర్టుకు దాఖలు చేసిన పిటిషన్ విచారణ సమయంలోనే న్యాయస్థాన వ్యాఖ్యలను వైసిపి నీలి మీడియా వక్రీకరిస్తూ తప్పుడు ప్రసారాలు చేయటం రాజకీయ దుర్మార్గపు చర్యని పశ్చిమగోదావరి జిల్లా టిడిపి అధ్యక్షురాలు, భీమవరం నియోజకవర్గ ఇన్చార్జి తోట సీతారామలక్ష్మి ఒక పత్రికా ప్రకటనలో తెలిపారు. త్వరలో రానున్న ఎన్నికలలో ఓటమి భయంతో జగన్ సర్కార్ చంద్రబాబు ప్రజలలోకి వస్తే తమ అవినీతి, కుట్ర రాజ కీయాలు బహిర్గమవుతాయని చంద్రబాబును రాజకీయ కార్యక్రమాలకు దూరంగా ఉంచాలనే దురుద్దేశంతో చంద్రబాబు బెయిల్ రద్దుపై వెంటనే విచారణ చేపట్టాలని సిఐడి వాదనను సుప్రీంకోర్టు తిరస్కరించడంపై నీలి మీడియా అబద్ధపు ట్రోలింగ్ చేయడం సరికాదన్నారు. స్కిల్ కేసులో ఇరు పక్షాలు బహిరంగ వ్యాఖ్యలు చేయవద్దని సుప్రీంకోర్టు తెలిపిందని చంద్రబాబును బహిరంగ సభలలో పాల్గొనకూడదని చెప్పలేదన్నారు. చంద్రబాబు రాజకీయ కార్యకలాపాలను, ప్రజా సమస్యలపై పర్యటన లను అడ్డుకోవాలని ఏపీ సిఐడి ద్వారా జగన్ చేస్తున్న కుట్రలు బయటపడడంతో ఎన్నికలు ఎప్పుడు వచ్చినా తెదేపా, జనసేన కూటమి సిద్ధంగా ఉన్నాయని రానున్న ఎన్నికలలో నీతి, నిజాయితీ గెలిచి చంద్రబాబు ముఖ్య మంత్రి కావడం ఖాయమని ఆమె పేర్కొన్నారు.

## అన్న సమారాధనలో పాల్గొన్న జుత్తిగ నాగరాజు



ఉండి, నవంబర్ 29 (ప్రజాపాలన ప్రతినిధి) :ఉండి నియోజకవర్గంలోని ఉండి గ్రామంలో బల్ల వంతెన వినాయకుడి గుడివద్ద బుధవారం ఉండి గ్రామ జనసేన పార్టీ అధ్యక్షుడు అరేపల్లి వెంకటేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన అఖండ అన్నసమారాధన కార్యక్రమంలో ఉండి నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ జుత్తిగ నాగరాజు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన వినాయకునికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం అఖండ అన్న సమారాధన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలోఅడపా గణేష్, యర్రా రవి, కుచ్చు శివకృష్ణ, కురిటి అప్పా రావు, తాడికొండ గోపి, కంది దుర్గాప్రసాద్, పెదపాటి ప్రసాద్ నల్లమాటి రమేష్, మోపిదేవి హరి, ఉండి మండల జనసేన పార్టీ నాయకులు, జనసైనికులు, కార్యకర్తలు అయ్యప్ప స్వాములు, భవానీలు పెద్ద సంఖ్యలో పాల్గొని అన్న ప్రసాదం స్వీకరించారు.

దక్షిణ మధ్య రైల్వే
Follow us on @SCRailwayindia
దక్షిణ మధ్య రైల్వే యొక్క టెండర్ ప్రకటనల వివరములు మా వెబ్‌సైట్: www.scr.indianrailways.gov.in పై చూడవచ్చును.

బహిరంగ ఇ-టెండరు నోటీసు నెం. DRM/Works/BZA/30/2023, తేది: 27.11.2023 PUB/1295

భారత రాష్ట్రపతి తరఫున దిగువ సంతకందారు దిగువ పనుల కొరకు తెలిపిన తేది మరియు 15.00 గం॥ల వరకు ఇ-టెండర్లు కోరుతున్నారు.

క్ర.సం. 1. టెండర్ నెం.: E-22-North-BZA-2023. పనివివరములు-పనిపేరు: SW-I : BZA డివిజన్- BZA-VSKP సెక్షన్: KYM-కడియం స్టేషన్ వద్ద 3 మీ. వెడల్పుతో నూతన ఫుట్ ఓవర్ బ్రిడ్జి ఏర్పాటు. (Sanction ID No.11.06.53.22.3.55.031). SW-II : BZA డివిజన్- BZAVSKP సెక్షన్: తుని: తుని స్టేషన్ వద్ద 6 మీ. వెడల్పుతో 2వ ఫుట్ ఓవర్ బ్రిడ్జి ఏర్పాటు. (Sanction ID No.11.06.53.22.3.55.032), SW-III : BZA డివిజన్- BZA-VSKP సెక్షన్: YLM-యలమంచిలి స్టేషన్ వద్ద 3 మీ. వెడల్పుతో నూతన ఫుట్ ఓవర్ బ్రిడ్జి ఏర్పాటు. (Sanction ID No.11.06.53.22.3.55.038). SW-IV: BZA డివిజన్- BZA-VSKP సెక్షన్: TDD- TDD స్టేషన్ వద్ద 3 మీ. వెడల్పుతో నూతన ఫుట్ ఓవర్ బ్రిడ్జితో ప్రస్తుతమున్న రైల్ టైప్ ఫుట్ ఓవర్ బ్రిడ్జి పునరుద్దరణ (Sanction ID No.11.06.53.22.1.55.003). కాలపరిమితి: 09 (తొమ్మిది) నెలలు, టెండరు విలువ: రూ. 9,67,05,937/-. ధరావత్తు సొమ్ము: రూ. 6,33,500/-. ముగింపు తేది: 11.12.2023.

క్ర.సం. 2. టెండర్ నెం. : E-22-Bridges-BZA-2023. పనివివరములు-పనిపేరు: SW-I : BZA డివిజన్- BZA-VSKP సెక్షన్: 2023-24 సమయంలో Sr.DEN/Br.Lines/ BZA పరిధి క్రింద ADEN/BR/NORTH/BZA లో SSE/BR/I/RJY సెక్షన్‌లోని వంతెనలకు పెయింటింగ్. SW-II : BZA డివిజన్- BZA-VSKP సెక్షన్: 2023-24 సమయంలో Sr.DEN/Br.Lines/ BZA పరిధి క్రింద ADEN/BR/NORTH/BZA లో SSE/BR/II/RJY సెక్షన్‌లోని వంతెనలకు పెయింటింగ్.
కాలపరిమితి: 10 (పది) నెలలు, టెండరు విలువ: రూ. 4,43,61,477/-. ధరావత్తు సొమ్ము: రూ. 3,71,800/-. ముగింపు తేది: 11.12.2023.

క్ర.సం. 3. టెండర్ నెం. : E-23- Bridges-BZA-2023. పనివివరములు-పనిపేరు: SW-I : BZA డివిజన్- GDR - OGL సెక్షన్: 2023-24 సమయంలో Sr.DEN/Br.Lines/ BZA పరిధి క్రింద ADEN/BR/SOUTH/BZA లో SSE/Br/BTTR సెక్షన్‌లోని వంతెనలకు పెయింటింగ్. SW-II : BZA డివిజన్- BZA - OGL సెక్షన్: 2023-24 సమయంలో Sr.DEN/Br.Lines/ BZA పరిధి క్రింద ADEN/BR/SOUTH/BZA లో SSE/Br/I/BZA సెక్షన్‌లోని వంతెనలకు పెయింటింగ్.
కాలపరిమితి: 10 (పది) నెలలు, టెండరు విలువ: రూ. 91,18,770/-. ధరావత్తు సొమ్ము: రూ. 1,82,400/-. ముగింపు తేది: 13.12.2023.

1) ఔత్సాహిక టెండరుదారులు టెండర్‌లోని ఏవైనా మార్పులు/ సవరణల కొరకు టెండరు ముగింపు తేదికి ముందే మా వెబ్‌సైట్: www.ireps.gov.in ను సందర్శించవలసిందిగా కోరడమైనది.

A1784 డివిజనల్ రైల్వే మేనేజర్ (వర్క్స్), విజయవాడ

తదుపరిగా టెండరు షరతులు/ వివరములు మరియు టెండరు డాక్యుమెంట్ల డౌన్‌లోడింగ్ కొరకు వెబ్‌సైట్ : https://www.ireps.gov.in లేదా www.scr.indianrailways.gov.in వద్ద దర్శించవలసిందిగా కోరడమైనది.

# కోర్టు ధిక్కరణ.. ఐఏఎస్ లకు జైలు శిక్ష



విజయవాడ, నవంబర్ 29, :కోర్టు ధిక్కరణకు పాల్పడ్డారని ఇద్దరు ఐఏఎస్‌లకు నెల రోజుల జైలు శిక్ష విధిస్తూ ఏపీ హైకోర్టు కీలక తీర్పు ఇచ్చింది. ఐఏఎస్ అధికారులు జె. శ్యామలరావు, పోలా భాస్కర్‌కు జైలు శిక్ష విధించింది. ఇద్దరు ఐఏఎస్‌లకు రూ. వెయ్యి చొప్పున జరిమానా కూడా విధించారు. నీరు-చెట్టు అంశంపై హైకోర్టు ఆదేశాలను ధిక్కరించారని హైకోర్టు తేల్చింది. వచ్చే నెల 8లోపు రిజిస్ట్రార్ జ్యుడీషియల్ వద్ద లొంగిపోవాలని హైకోర్టు ఆదేశించింది. 2019 ముందు రాష్ట్రంలో జరిగిన నీరు-చెట్టు పనుల బిల్లులు కూడా ఇప్పటికీ చెల్లించలేదు. అవన్నీ చాలావరకు చిన్న మొత్తాలే. వీరంతా కోర్టును ఆశ్రయించారు. న్యాయస్థానం ఆదేశించినా బిల్లులు చెల్లించకపోవడంతో కోర్టు ధిక్కరణ కేసులూ నమోదయ్యాయి. ఈ ధిక్కరణ కేసులకు సంబంధించినవే ఇంకా రూ.270 కోట్ల మేర చెల్లించాల్సి ఉంది. ఇవికాక మరో రూ.400 కోట్లకు పైగా పెండింగ్ బిల్లులు ఉన్నాయి. వాటిని తక్షణమే చెల్లించాలని కాంట్రాక్టర్లతో పాటు బిల్డర్ల అసోసియేషన్ వరుసగా వినతులు సమర్పిస్తున్నా చెల్లించలేదు. రహదారులు భవనాల శాఖ గత ఆర్థిక ఏడాదిలోనే బిల్లులు చేసి చెల్లించాల్సిన బకాయిలు రూ.332 కోట్లు పెండింగ్‌లో ఉన్నాయి. బడ్జెట్ మంజూరు లేక దాదాపు రూ.500 కోట్ల బిల్లులు సీ.ఎఫ్.ఎమ్.ఎస్.లో అప్‌లోడ్ చేయలేదు. పంచాయతీ రాజ్‌శాఖలోనూ రూ.430 కోట్ల వరకు చెల్లింపులు చేయాల్సి ఉంది. వీటికి చెల్లింపులు చేయకపోవడంతో బాధితులు కోర్టుకు వెళ్లారు. చెల్లించాలనికోర్టు తీర్పు ఇచ్చినా చెల్లించకపోగా.. ఎంపిక చేసుకున్న కొందరికే మంజూరు చేస్తూ.. మిగిలిన వారి విషయంలో వివక్ష చూపుతోంది. హైకోర్టు జోక్యంతో కొంతమందికి ఉపశమనం లభించినా.. ప్రభుత్వం బిల్లులను చెల్లించలేదంటూ హైకోర్టులో దాఖలైన కోర్టు ధిక్కరణ వ్యాజ్యాల సంఖ్య వేలల్లో ఉంది. నేషనల్ జ్యుడీషియల్ డేటా గ్రిడ్ ప్రకారం.. 2023 అక్టోబర్ 23 వరకూ దేశ వ్యాప్తంగా లక్షా 17 వేల 324 కోర్టు ధిక్కరణ కేసులు హైకోర్టుల్లో పెండింగ్‌ల్లో ఉన్నాయి. ఇందులో అత్యధికంగా అలహాబాద్ హైకోర్టులో 25 వేల 719 ధిక్కరణ కేసులుంటే.. రెండో స్థానంలో ఉన్న ఏపీ హైకోర్టులో 13 వేల 312 ధిక్కరణ కేసులు ఉన్నాయి. గతంలో కోర్టు ధిక్కరణ కేసుల్లో పలువురు ఐఏఎస్‌లకు ఇలాగే శిక్షలుపడ్డాయి. అయితే డివిజన్ బెంచ్ కు వెళ్లి ఎలాగోలా బయటపడ్డారు. శిక్షలు పడిన తర్వాత కోర్టు ఉత్తర్వులు అమలు చేసి బయపడ్డారు. ఇప్పుడు కూడా అదే చేస్తారా లేకపోతే.. జైలుకు వెళ్తారా అన్నది చూ?డాల్సి ఉంది.

## జగన్మోహన్ రెడ్డి ఎన్నికల మేనిఫెస్టోలో ముస్లిం మైనార్టీలకు ప్రకటించిన హామీలను అమలు చేయాలి: ఎంఐఎం




పల్నాడు జిల్లా. నరసరావుపేట. నవంబర్ 29 (ప్రజాపాలన ప్రతినిధి.): పల్నాడు జిల్లా కేంద్రం నరసరావుపేట పట్టణంలో 15వ వార్డు నందు ఎంఐఎం పార్టీ నూతన కార్యాలయం ప్రారంభించి పట్టణ అధ్యక్షుడు షేక్ మౌలాలి అధ్యక్షతన మీడియా సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఉమ్మడి గుంటూరు జిల్లా ఎంఎం పార్టీ అధ్యక్షుడు షేక్ కరిముల్లా, ఉమ్మడి గుంటూరు జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ మస్తాన్ వలి, నియోజకవర్గ ఇన్చార్జ్ పఠాన్. నాసరవలి పాల్గొని సమావేశాన్ని ఉద్దేశించి ఇరువురు నేతలు మాట్లాడుతూ 2019 ఎన్నికలలో పార్టీ అధినేత అసదుద్దీన్ ఓవైసీ ఆదేశాల మేరకు ఆంధ్రప్రదేశ్ ఎంఐఎం పార్టీగా తమ వంతు కృషి చేసి జగన్మోహన్ రెడ్డి అధికారంలో రావడానికి ఎంఎం పార్టీ ఎంతో దోహతో పడిందని కానీ జగన్ మోహన్ రెడ్డి అధికారం చేపట్టిన తర్వాత ఈ నాలుగున్నర సంవత్సరముల నుండి ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలకు అమలు చేయకపోగా ప్రశ్నించిన వారిపై అక్రమ కేసులు బనాయిస్తూ వ్యక్తిగత కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతూ ప్రభుత్వ వైఫల్యాలను కప్పిపుచ్చుకుంటూ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలపై దాడులు పరంపర కొనసాగిస్తా ఉన్నారని ఇప్పటికైనా ఉన్న ఈ నాలుగు నెలల కాలంలో మీరు మేనిఫెస్టోలో ప్రకటించిన మైనార్టీ కార్పొరేషన్ ఇస్లామిక్ బ్యాంక్ మౌజనులకు ఇళ్ల స్థలాలు గత ప్రభుత్వం మొదలుపెట్టిన మైనార్టీ బాలుర పాఠశాలలను వసతి గృహాలను అలాగే మసీదులను కబరస్థానులను ఇప్పటికైనా ఆగిపోయిన పనులను ఇచ్చిన తదితర హామీలను అమలుపరచాలని ఎం ఎం పార్టీగా డిమాండ్ చేస్తున్నామన్నారు లేనిపక్షంలో మీ యొక్క ప్రభుత్వ వైఫల్యాలను మా అధినేత ఓవైసీ గారి దృష్టికి తీసుకెళ్లి రాబోయే ఎన్నికల్లో ఆంధ్రప్రదేశ్ ఎంఐఎం పార్టీ భవిష్యత్తు కార్యచరణను ప్రకటిస్తామని వెల్లడించారు. అలాగే డిసెంబర్ 10వ తేదీ నుండి రాష్ట్ర ప్రభుత్వం ఏదైతే బీసీ కుల జనగననా చేపడతా ఉన్నారు ఆ యొక్క కుల గణన కార్యక్రమాన్ని నిసక్షపాతంగా సక్రమంగా కులగనన కార్యక్రమాన్ని చేపట్టాలని ఎంఐఎం పార్టీగా డిమాండ్ చేశారు. యొక్క కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి షేక్. దర్యావలి, షేక్ ఆరిఫ్, షేక్ మసూద్, మౌలాలి, కరిముల్లా తదితరులు పాల్గొన్నారు.




## "హను మాన్" లో అలాంటి సీన్స్ ఏవి ఉండవ్.!




టాలీవుడ్ నుంచి రాబోతున్న పలు భారీ చిత్రాల్లో సంక్రాంతి రేస్ కి సిద్ధంగా చిత్రాల్లో యంగ్ అండ్ టాలెంటెడ్ హీరో తేజ సజ్జ హీరోగా అమృత అయ్యర్ హీరోయిన్ గా టాలెంటెడ్ ఫిల్మ్ మేకర్ ప్రశాంత్ వర్మ తెరకెక్కిస్తున్న మాసివ్ విజువల్ అండ్ యాక్షన్ డ్రామా "హను మాన్". మరి మన టాలీవుడ్ నుంచి రాబోతున్న మొదటి సూపర్ హీరో సినిమా కావడం పైగా ఫస్ట్ టీజర్ తర్వాత అంచనాలు ఏ లెవెల్ కి వెళ్ళాయో కూడా అందరికీ తెలిసిందే. అయితే ఈ సినిమాపై ప్రశాంత్ మాట్లాడుతూ ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేసాడు. ఈ సినిమా సంక్రాంతికి తగ్గ ఒక ప్రాపర్ సినిమా అని అలాగే ఈ చిత్రంలో పొగాకు కానీ మద్యంకి సంబంధించి ఒక్క సీన్ కూడా ఉండదు అని ఇదొక క్లీన్ చిత్రమని తెలిపాడు. మరి చిత్రానికి అనుదీప్ దేవ్ సంగీతం అందిస్తుండగా ప్రైమ్ షో ఎంటర్టైన్మెంట్ వారు నిర్మాణం వహిస్తున్నారు. అలాగే ఈ చిత్రం జనవరి 12న గ్రాండ్ గా రిలీజ్ కాబోతుంది.

## ప్రభాస్ "స్పిరిట్" రిలీజ్ టైం లాక్.!





పాన్ ఇండియా రెబల్ స్టార్ ప్రభాస్ హీరోగా ఇప్పుడు నటించిన అవైటెడ్ బిగ్గెస్ట్ యాక్షన్ థ్రిల్లర్ చిత్రం "సలార్" కోసం అంతా ఎదురు చూస్తున్న సంగతి తెలిసిందే. మరి ఈ భారీ చిత్రం రిలీజ్ కి సమయం దగ్గర పడుతుండగా ఫ్యాన్స్ కి కూడా కావాల్సినంత హైప్ ని మేకర్స్ అందిస్తున్నారు. అయితే ఈ సినిమా తర్వాత ప్రభాస్ లైనప్ లో సెన్సేషనల్ దర్శకుడు సందీప్ రెడ్డి వంగ తో ఉన్న "స్పిరిట్" పై కూడా సాలిడ్ హైప్ నెలకొనగా ఈ చిత్రంపై పలు ఆసక్తికర వార్తలు బయటకి వచ్చాయి. మరి వాటిలో ఆల్రెడీ దర్శకుడు సందీప్ ఈ చిత్రాన్ని వచ్చే ఏడాది సెప్టెంబర్ నుంచి స్టార్ట్ చేస్తున్నట్టుగా కన్ఫర్మ్ చేసాడు. ఇక దీనితో పాటుగా ఇప్పుడు అదనంగా మరింత సాలిడ్ ఇన్ఫో బయటకి వచ్చింది. దీనితో ఈ సినిమాని తాము 2025 క్రిస్మస్ రేస్ లో లేదా 2026 సంక్రాంతి కానుకగా రిలీజ్ చేస్తున్నట్టుగా కన్ఫర్మ్ చేశారు. మరి ఈ అవైటెడ్ ప్రాజెక్ట్ కోసం అయితే అప్పటివరకు ఆగక తప్పదు.

## "గుంటూరు కారం" ఈ అప్డేట్ కోసం అంతా వెయిటింగ్.!

మన టాలీవుడ్ సూపర్ స్టార్ మహేష్ బాబు హీరోగా యంగ్ హీరోయిన్స్ మీనాక్షి చౌదరి మరియు శ్రీలీల లు హీరోయిన్స్ గా మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ తెరకెక్కిస్తున్న మాస్ మసాలా ఎంటర్టైనర్ చిత్రం "గుంటూరు కారం". భారీ అంచనాలు ఉన్న ఈ చిత్రంలో మహేష్ చాలా కాలం తర్వాత ఒక ఫుల్ లెంగ్త్ మాస్ రోల్ లో కనిపిస్తున్నాడు. దీనితో ఫ్యాన్స్ అంతా ఎంతో హైప్ తో ఈ సినిమా కోసం ఎదురు చూస్తున్నారు. ఇక సినిమా నుంచి ఆల్రెడీ వచ్చిన ఫస్ట్ సాంగ్ కూడా సూపర్ హిట్ అయ్యింది. మరి ఇప్పుడు అంతా సినిమా నెక్స్ట్ సాంగ్ ఎప్పుడు అని ఎదురు చూస్తున్నారు. ఆల్రెడీ యంగ్ అండ్ డైనమిక్ ప్రొడ్యూసర్ సెకండ్ సింగిల్ ని కన్ఫర్మ్ చేశారు కానీ ఈ రెండో వారంలో ఇంకా మెకాన్ నుంచి ఎలాంటి మూమెంట్ లేకపోవడం ఇంకా సినిమా రిలీజ్ సమయం కూడా దగ్గరకి వస్తుండడంతో అప్డేట్స్ విషయంలో ఫ్యాన్స్ తొందరపడుతున్నారు. మరి ఈ సాంగ్ పై అప్డేట్ ఈ వీక్ లో ఎప్పుడైనా వస్తుందేమో చూడాలి.




## ఈ ప్లానింగ్ కరెక్ట్ కాదు చరణ్ అన్న



గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ ఆర్ఆర్ఆర్ తర్వాత ఇప్పటి వరకు ఆచార్య మూవీతోనే ప్రేక్షకుల ముందుకి వచ్చారు. ఆ సినిమా డిజాస్టర్ అయ్యింది. అయితే ఆర్ఆర్ఆర్ అయిపోయిన తర్వాత కచ్చితంగా ప్రతి ఏడాది ఒకటి, రెండు సినిమాలు ఉండేలా చూసుకుంటానని చెప్పారు. కాని ఈ ఏడాదిలో రామ్ చరణ్ నుంచి ఒక్క సినిమా కూడా రాలేదు. ప్రస్తుతం శంకర్ దర్శకత్వంలో రామ్ చరణ్ గేమ్ చేంజర్ మూవీ చేస్తున్నారు. ఈ మూవీ షూటింగ్ దశలో ఉంది. గత ఏడాది ప్రారంభమైన శంకర్ చాలా నెమ్మదిగా ఈ సినిమా చేస్తున్నారు. షెడ్యూల్ షెడ్యూల్ కి చాలా గ్యాప్ వచ్చేస్తోంది. ఈ టైంలో వేరే మూవీ చేయడానికి స్కోప్ ఉన్న కూడా చరణ్ పట్టాలు ఎక్కించే ప్రయత్నం చేయలేదు. బుచ్చిబాబు దర్శకత్వంలో ఆర్సి 16కి చరణ్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. అయితే ఆ సినిమాలో రామ్ చరణ్ లుక్, ఆహార్యం కంప్లీట్ డిఫరెంట్ గా ఉండాలి. వింటేజ్ స్టైల్ లో గ్రామీణ నేపథ్యంలో స్పోర్ట్స్ బ్యాక్ డ్రాప్ లో కథ ఉంటుంది కాబట్టి దానికి తగ్గట్లుగానే రూపం ఉండాలి. గేమ్ చేంజర్ చేస్తూ అది చేయడం కష్టం అవుతుంది. అందుకే గ్యాప్ తీసుకుంటున్నట్లు తెలుస్తోంది. అయితే బుచ్చిబాబు సినిమాని కాస్త వెనక్కి తీసుకెళ్ళి ఇంకేదైన ప్రాజెక్ట్ చేసి ఉంటే బాగుండేది అనే టాక్ వినిపిస్తోంది. చరణ్ మాత్రం ప్రాజెక్ట్స్ విషయం ఎలాంటి తొందర పడకుండా స్లో ఫేజ్ లోనే వెళ్తున్నారు. కాని మెగా అభిమానులు మాత్రం ఏడాదికి కనీసం రెండు సినిమాలు అయిన వస్తే బాగుంటుంది అని ఎక్స్ పెక్ట్ చేస్తున్నారు. గేమ్ చేంజర్ రిలీజ్ తర్వాత అయిన చరణ్ తన సినిమాల ప్లానింగ్ విషయంలో మార్పులు చేసుకుంటారా లేదంటే అలాగే వెళ్తారా అనేది ఇప్పుడు చూడాలి. ఏదేమైనా కూడా ఫ్యాన్స్ ఈ ప్లానింగ్ కరెక్ట్ గా లేదన్నా అంటూ సోషల్ మీడియాలో ఆవేదన చెందుతున్నారు. ఇక బుచ్చిబాబు దర్శకత్వంలో సినిమా మాత్రం వచ్చే ఏడాది సెట్స్ పైకి వెళ్ళే అవకాశం కనిపిస్తోంది. ప్రస్తుతం ఈ సినిమా ప్రీప్రొడక్షన్ వర్క్ స్టార్ట్ అయ్యింది. త్వరలో దీనిపై ఒక క్లారిటీ రావొచ్చు.

## యానిమల్ టోటల్ బడ్జెట్ ఎంతంటే?



సందీప్ రెడ్డి వంగా దర్శకత్వంలో రణబీర్ కపూర్ హీరోగా తెరకెక్కి ప్రేక్షకుల ముందుకి రాబోతున్న చిత్రం యానిమల్. డిసెంబర్ 1న ప్రపంచ వ్యాప్తంగా ఈ చిత్రం ఐదు భాషలలో రిలీజ్ అవుతోంది. ఇదిలా ఉంటే భారీ బడ్జెట్ తో టి-సిరీస్, భ్రమరాంబిక పిక్చర్స్ సంయుక్తంగా యానిమల్ సినిమాని నిర్మించాయి. అర్జున్ రెడ్డి హిందీ రీమేక్ కూడా టి-సిరీస్ చేయడం విశేషం. ఆ సినిమా భూషణ్ కుమార్ కి భారీ లాభాలు తీసుకొచ్చింది. దీంతో మరో మూడు సినిమాలు సందీప్ రెడ్డి దర్శకత్వంలో చేయడానికి భూషణ్ కుమార్ ఒప్పందం చేసుకున్నారు. వాటిలో భాగంగానే యానిమల్ ఇప్పుడు వస్తోంది. ఈ సినిమాకి ఏకంగా 200 కోట్లు ఖర్చు పెట్టారంట. నిర్మాతలలో ఒకరైనా సందీప్ రెడ్డి సోదరుడు ప్రణయ్ రెడ్డి ఈ విషయాన్ని ఇంటర్వ్యూలలో వెల్లడించాడు. స్టార్ సందీప్ రెడ్డిపై నమ్మకంతో ఇంత బడ్జెట్ పెట్టి సినిమా చేసినందుకు భూషణ్ కుమార్ కి ప్రణయ్ రెడ్డి కృతజ్ఞతలు తెలియజేశారు. ఇప్పటికే ఈ సినిమా డిజిటల్ రైట్స్ ద్వారా సగానికి పైగా పెట్టుబడి రికవరీ అయిపోయిందంట. థియాట్రికల్ బిజినెస్ కూడా స్ట్రాంగ్ గా జరగడంతో భూషణ్ కుమార్ టేబుల్ ప్రాఫిట్ తోనే యానిమల్ రిలీజ్ చేస్తున్నారు. ట్రైలర్ తర్వాత మూవీపైన ఎక్స్ పెక్టేషన్స్ అమాంతం పెరిగిపోయాయి. ఈ నేపథ్యంలో ఇప్పటికే ఓవర్సీస్ తో పాటు నార్త్ ఇండియాలో మల్టీప్లెక్స్ చైన్ లో అడ్వాన్స్ బుకింగ్స్ భారీ గా జరుగుతున్నాయి. ఇదే జోరు కొనసాగితే మొదటి రోజు వంద కోట్లకి పైగా గ్రాస్ కలెక్ట్ చేసే అవకాశం ఉందని ట్రేడ్ పండితులు చెబుతున్నారు. అదే జరిగితే రణబీర్ కపూర్ ఏకంగా ప్రభాస్, షారుఖ్ సరసన చేరుతాడు. తెలుగులో కూడా ఈ సినిమాకి సాలిడ్ ఓపెనింగ్స్ వస్తాయని అంచనా వేస్తున్నారు. అర్జున్ రెడ్డి తర్వాత సందీప్ రెడ్డి నుంచి వస్తోన్న సినిమా కావడంతో ఎక్స్ పెక్టేషన్స్ పీక్ లో ఉన్నాయి. మూవీలో హీరోయిన్ గా రష్మిక మందన నటించడం కూడా అదనపు ఆకర్షణగా ఉంది. మరి ఇన్ని ఎక్స్ పెక్టేషన్స్ మధ్య వస్తోన్న యానిమల్ ఎలాంటి రిజల్ట్ అందుకుంటుంది అనేది వేచి చూడాలి.

## అమ్మా నాన్న ఓ తమిళ అమ్మాయి సీక్వెల్..



మాస్ మహారాజ్ రవితేజ నటించిన సూపర్ హిట్ మూవీ అమ్మ నాన్న ఓ తమిళ అమ్మాయి పూరీ జగన్నాథ్ డైరెక్షన్ లో తెరకెక్కిన విషయం తెలిసిందే. 2003లో వచ్చిన ఈ సినిమా యూత్ ఆడియన్స్ ని మెప్పించింది. బాక్సింగ్ నేపథ్యంతో పాటుగా మదర్ సెంటిమెంట్ బాగా వర్క్ అవుట్ అయ్యింది. అయితే ఇప్పుడు ఈ సినిమాకు సీక్వెల్ ప్లానింగ్ లో ఉన్నారట మేకర్స్. అదేంటి పూరీ ఇస్మార్ట్ డబుల్ తో.. రవితేజ తన నెక్స్ట్ సినిమాతో బిజీగా ఉన్నారు కదా అసలు అమ్మా నాన్న ఓ తమిళ అమ్మాయి సీక్వెల్ డిస్కషన్స్ లో కూడా లేదు కదా అనుకోవచ్చు. అమ్మ నాన్న ఓ తమిళ అమ్మాయి సీక్వెల్ ఉంటుంది. కానీ అది తెలుగులో కాదు తమిళంలో అని తెలుస్తుంది. పూరీ తీసిన అమ్మ నాన్న ఓ తమిళ అమ్మాయి సినిమా తమిళ్ లో ఎం కుమరన్ సన్నాఫ్ మహాలక్ష్మి గా రీమేక్ చేశారు. జయం రవి, ఆసిన్ హీరో హీరోయిన్స్ గా నటించిన ఈ సినిమాను మోహన్ రాజా డైరెక్ట్ చేశారు. రీమేక్ స్పెషలిస్ట్ అయిన మోహన్ రాజా తీసిన ఎం కుమరన్ సన్నాఫ్ మహాలక్ష్మి కూడా సూపర్ హిట్ అయ్యింది. తెలుగులో జయసుధ చేసిన మదర్ రోల్ తమిళంలో నదియా చేశారు. ఆఫ్టర్ లాంగ్ గ్యాప్ నదియా చేసిన సినిమా అది. ఇప్పుడు ఆ సినిమాకు సీక్వెల్ ప్లానింగ్ లో ఉన్నారు మోహన్ రాజా. లాస్ట్ ఇయర్ చిరంజీవితో గాడ్ ఫాదర్ సినిమా చేసిన మోహన్ రాజా నాగార్జున, అఖిల్ తో కలిసి ఒక భారీ మల్టీస్టారర్ ప్లాన్ చేశారు. ఏమైందో ఏమో కానీ ఆ సినిమా సెట్స్ మీదకు వెళ్లలేదు. ఆ తర్వాత మోహన్ రాజా ఎం కుమరన్ సన్నాఫ్ మహాలక్ష్మి సీక్వెల్ ప్లాన్ చేశారు. సినిమా ప్రీ ప్రొడక్షన్ వర్క్ పూర్తి కాగా త్వరలోనే ఈ సినిమా సెట్స్ మీదకు వెళ్తుందని తెలుస్తుంది.

జయం రవి హీరోగా నటిస్తున్న ఈ సినిమాలో హీరోయిన్ ఎవరన్నది తెలియాల్సి ఉంది. జయం రవి మోహన్ రాజా ఈ కాంబినేషన్ లో ఎన్నో సూపర్ హిట్ సినిమాలు వచ్చాయి. అన్న డైరెక్టర్ తమ్ముడు హీరోగా పర్ఫెక్ట్ సింక్ తో సినిమాలు చేస్తారు. ఆడియన్స్ కూడా ఈ కాంబో సినిమా అనగానే భారీ అంచనాలతో ఉంటారు. మరి ఎం కుమరన్ సన్నాఫ్ మహాలక్ష్మి 2 ఎలా ఉంటుందో చూడాలి.



Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printed & published at Unyted Publications, From H.no: #50-61,-3, Rajendra Nagar, Seethampet, Visakhapatnam-16. and SREE SESHASAI ENTERPRISES "D.NO : 3-88, "C/O CHANDRA THEATER," GOSALA VILLAGE, "MAIN ROAD, PENAMALURU MANDAL, KRISHNA DT, ANDHRAPRADESH, India. Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com
PIN: 521151."MOBILE :9912333140 Email : sreeseshasaivja@gmail.com.